




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

శుక్రవారం 8 ఆగస్టు 2025 పేజీలు 8


# కూటమి ప్రభుత్వంతోనే చేనేతల అభివృద్ధి





**నేతన్నల పెద్దబిడ్డ చంద్రన్న, ముద్దుబిడ్డ లోకేషన్న - కుప్పడం చీరతో ప్రపంచ దేశాలకు చీరాల ఖ్యాతి**

**చీరాలలో 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రులు సవిత, డాక్టర్ స్వామి**



చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో చేనేతలకు పార్టీ ఆవిర్భావం నుంచి తమ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత అన్నారు. బాపట్ల జిల్లాలోని చీరాల నియోజకవర్గం జాండ్రపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన ఆత్మీయ చేనేత దినోత్సవ వేడుకల్లో మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామితో మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, చేనేతల అభ్యున్నతి కోసం టీడీపీ ఆవిర్భావం నుంచి కృషి చేస్తోందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబు నాయుడు చేనేతలు గౌరవ ప్రదమైన జీవితం సాగించాలని లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు.. చేనేతలకు పెద్ద దిక్కుగా, మంత్రి లోకేష్ ముద్దు బిడ్డగా వ్యవహరిస్తూ, చేనేత రంగ అభివృద్ధికి రేయింబవళ్ళు కృషి చేస్తున్నారన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతలకు మేలు

మిగతా 6లో


## కూటమి పాలనలోనే అభివృద్ధి సాధ్యం

- రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట
- వెలిగొండ ప్రాజెక్టు పూర్తిపై ప్రత్యేక దృష్టి
- పొగాకు, శెనగ రైతుల సమస్యలు పరిష్కరిస్తాం
- బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటన విజయవంతం
- ఒంగోలులో పార్టీ శ్రేణులు గ్రాండ్ వెల్‌కమ్, భారీ ర్యాలీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లాలో అత్యధికంగా ప్రతి ఒక్కరు వ్యవసాయంపైనే ఆధార పడి ఉన్నారని, రైతుల ఇబ్బందులు, కష్టాలు తీర్చే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. బీజేపీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సారథ్యం పేరుతో జిల్లాల పర్యటన చేపట్టిన మాధవ్ బుధవారం ప్రకాశం జిల్లాలో పర్యటించారు. జిల్లాలో ఆయన పర్యటన అంగరంగ వైభవంగా సాగింది. కార్యకర్తలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఒంగోలులో నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ఛాయ్ పే చర్చలో పాల్గొన్నారు. స్థానిక ఛాయ్ దుకాణం వద్ద ప్రజలతో మాట్లాడారు. పొగాకు రైతులు, ఆక్వా రైతులు, శనగ రైతులు, ప్రజలు వారి సమస్యలను మాధవ్ దృష్టికి తీసుకొచ్చారు. కర్ణాటకలో మాదిరిగా

మిగతా 6లో




## రైల్వే మంత్రిని కలిసిన ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఢిల్లీలో రైల్వేశాఖ మంత్రి అశ్విని వైశ్నవ్‌ని ఆయన కార్యాలయంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రానికి చెందిన సహచర పార్లమెంటు సభ్యులతో కలిసి రాష్ట్రం, ప్రకాశం జిల్లాకు సంబందించి రైల్వే శాఖకు సంబంధించి చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న పనులకు సత్వరం పూర్తి చేయవల్సిందిగా కోరారు. దానికి అయన సానుకూలంగా కేంద్ర మంత్రి స్పందించి వాటి పూర్తికి తప్పక కృషి చేస్తానని తెలియజేశారు.

## పేదల ఆరోగ్యమే ధ్యేయంగా కూటమి పాలన

**గడచిన ఏడాదిలో రూ.400 కోట్లు పంపిణీ: మంత్రి గొట్టిపాటి రవికుమార్**



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కూటమి సారథ్యంలోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పని చేస్తుందని పేద ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్య మిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు మండలం లోని పుట్టవారిపాలెం అడ్డరోడ్డు నందు గల మంత్రి గొట్టిపాటి అతిథి గృహంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేయకుండా పేద ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడిందని ప్రజల ఆరోగ్యాన్ని గాలి కొదిలేసిందని ఆయన విమర్శించారు పేద ప్రజలకు కూడా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని

మిగతా 6లో

## త్వరలోనే బర్లీ రైతుల ఖాతాల్లో నగదు జమ

**8 వేల మంది రైతుల నుంచి పది మిలియన్ల పొగాకు కొనుగోలు**

**పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఎమ్మెల్యేలు ఏలూరి, వేగేశన**



బాపట్ల, మేజర్‌న్యూస్: మార్క్‌ఫెడ్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోలు చేసిన రైతుల ఖాతాల్లో కొద్దిరోజుల్లో నగదు జమ చేస్తామని, చివరి ఆకు వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం బాపట్లలో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా

మిగతా 6లో

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సీజనల్ వ్యాధుల నియంత్రణ అధికారులదే బాధ్యత: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల

సీజనల్ వ్యాధులను నియంత్రించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణపై 11 శాఖల అధికారులతో గురువారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు ముం దస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలే అవకాశమున్న పరిస్థితులలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. నిద్రాహారాలు మాని చిత్తశుద్ధితో పనిచేయాలని హెచ్చరించారు. ముఖ్యంగా నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి, వేటపాలెం మండలాలలో అధికారులంతా అప్రమత్తం



కావాలన్నారు. డెంగ్యూ, విష జ్వరాల వంటివి ప్రబల కుండా, అన్ని పరిస్థితులు అదీనంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను విస్మరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. డెంగ్యూ కేసులు నమోదైన చోట అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ చెప్పారు. చెరుకుపల్లి, నగరం, వేటపాలెం నగరం మండలాలలో 8 డెంగ్యూ కేసులు నమోదయా యన్నారు. డెంగ్యూ కేసులు పెరగకుండా అధికా రులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాపిడ్ టెస్ట్ లు చేయాలని ఆదేశించారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతం నుంచి పది కిలోమీటర్ల చుట్టూ పరిధిలో దోమల లార్వా నిర్మూలనకు స్ప్రేయింగ్ చేయాలన్నారు. మురుగునీరు, వర్షం నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేయాలని, లార్వా నిర్మూలనకు గంబూషియా చేపల యూనిట్లు 100 విడుదల చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఫాగింగ్ చేపట్టాలన్నారు. విధుల పట్ల నిర్లిప్తంగా వ్యవహరిస్తే గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులనైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్లాస్టిక్ డబ్బాలు, టైర్లు, కొబ్బరి బొండాలను చెప్పు సంపద కేంద్రాల గాకుండా డంప్ చేస్తే చర్యలు ఉంటాయన్నారు. ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, వైద్య ఆరోగ్యశాఖ తదితరులు పాల్గొన్నారు.





## రెండు ఫ్యాన్లు, విద్యార్థులకు కంచాలు పంపిణీ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: స్థానిక రైలు పేట మున్సిపల్ హైస్కూల్ పాఠశాల తరగతి గదులకు రెండు సీలింగ్ ఫ్యాన్లు, విద్యార్థులకు భోజనం ప్లేట్లు బాపట్ల రోటరీ సభ్యుడు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, లక్ష్మీరాజ్యం దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా గురువారం విద్యార్థులకు స్వీట్లు పంచి, భోజనం తినేందుకు ప్లేట్లు, పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లను రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ ఇంటి వద్ద ఉన్న మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి అవసరమైన భోజన ప్లేట్లను, పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. రోటరీ కోశాధికారి కొత్త సుబ్బారావు, సీనియర్ సభ్యులు ఇ. హరి బాబు, బుర్లె రామ సుబ్బారావు, జే వి కృష్ణారావు, ఎస్ రమేష్ బాబు, కోళ్లపూడి ఉపేంద్ర గుప్త, షేక్ మస్తాన్ వలి, వి ఎల్ పి కుమార్, తాళ్లూరి మల్లికా ర్జునరావు, పాఠశాల ఉపాధ్యాయులు రాజేష్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం కార్యాలయం వద్ద సీనియర్ చేనేత కార్మికుడు కొఠరపు పార్థసారథి చేనేత జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎ.పి. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు పాలక వర్గ ఎన్నికలు జరిగి దశాబ్ద కాలం గడిచిపోయినప్పటికీ ఎన్నికలు నిర్వహిం చడంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. తక్షణమే చేనేత సహకార పాలకవర్గ ఎన్నికలు నిర్వహించాలి ఆయన డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ. 127.87కోట్లుబకాయిలను చెల్లించి కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని బాలాజీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో చేనేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ రూ. 17.17 చెల్లించాల్సి ఉండగా రూ. 5 కోట్లు కొటాయించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు . ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు కొడాలి రామ కోటేశ్వరరావు, కె.వీర మోహనరావు, ఏఐటియుసి నాయకులు బండారు శ్రీనివాసరావు, విష్ణు మొలకల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## తల్లులు పిల్లల పోషణపై దృష్టి సారించాలి

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: పసిపిల్ల పోషణ పై తల్లులు దృష్టి సారించి వారికి సమయానుకూలంగా అవసరమైన ఆహారంను అందజేయాలని మోపర్రు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. గురువారం మోపర్రు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు జరిగాయి. ఈ సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు తల్లిపాలు పట్టించడం తో వారిలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. తల్లులు బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టాలని శిశువుకు మొట్టమొదటి వ్యాధి నిరోధక టీకాల తల్లిపాలు పనిచేస్తాయన్నారు. ముందుగా గ్రామంలో అంగన్వాడీ లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తల్లిపాల యొక్క విశిష్టతను తెలియజేస్తూ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి షరీఫ్, కె అనిత, ఆశా కార్యకర్త వాణి, అంగన్వాడి కార్యకర్తలు జి ఉష, జి రాజకుమారి, లీలావతి, ప్రసన్న, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: చేనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని జిల్లా మాజీ ఆప్కో డైరెక్టర్ దివి రాంబాబు అన్నారు. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఆరుంబాక చేనేత సొసైటీ కార్యాలయం వద్ద దివి రాంబాబు ఆధ్వర్యంలో చేనేత దినోత్సవ సభ నిర్వహించారు. చేనేత డెవలప్మెంట్ అధికారి పి వెంకట్రావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎమ్మార్ కె మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వ్యవసాయం తర్వాత వేలాది మందికి చేనేత రంగం ఉపాధి కల్పిస్తుంది. అలాంటి చేనేత రంగానికి అండగా నిలిచేం దుకు కూటమి ప్రభుత్వం నేటి నుంచి ప్రతి చేనేత కుటుంబానికి 200 యూనిట్లు, మరమగ్గాలుకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు అందించటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి రాజేంద్ర సొసైటీ అధ్యక్షులు దివి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు, రేపల్లె మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జొన్నాదుల వెంకటేశ్వరరావు, గొర్రె రమేష్ పాల్గొన్నారు.



## ఉమా భారతిని ఆశీర్వదించిన మోదుగుల

పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు శివారు రెడ్ల పాలెం గ్రామానికి చెందిన అక్కల వెంకట కృష్ణారెడ్డి కుమార్తె ఉమా భారతి వివాహ ఫంక్షన్ కార్యక్రమానికి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి మోదుగుల బసవపున్నా రెడ్డి హాజరై అక్షంతలు వేసి ఆశీర్వదించారు. కంకిపాటి నరసింహం మూర్తి రాజు కుంచెల వీర రాఘవరెడ్డి పలువురు హాజరై అక్షంతలు వేసి ఆశీర్వదించారు.

## దోమల నివారణకు 'గంబూసియా చేపలు'



అమర్తలూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: మండల పరిధిలో గల అమృతలూరు, మోపర్రు, మూల్పూరు, ఇంటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గల వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల ఎంఎల్ హెచ్ పి లు, విలేజ్ హెల్త్ సెక్రటరీలు మరియు ఆశా కార్యకర్తల ఆరోగ్య కార్యకర్తల సహాయ సహకారాలతో వివిధ నీటి గుంటలు మరియు బావులలో దోమలను తినే గంబూసియా చేపలను దోమల నివారణకై విడుదల చేసినట్లు తెనాలి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గంబూషియా చేపలు తక్కువ నీటి లోతు ఉన్న గుంటలలోనూ ఆక్సిజన్ తక్కువగా ఉన్న నీటిలోనూ మరియు అత్యధిక ఉష్ణోగ్రత లోను ఇవి బాగా బతుకుతాయని ప్రతి చాప రోజుకి సుమారు 300 దోమల లార్వాలను తింటుందన్నారు. తద్వారా దోమల యొక్క పుట్టుక తగ్గి దోమల సంతతి తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృతలూరు వైద్యాధికారిణి డాక్టర్ సంగెపు వెంకటలక్ష్మి, మూల్పూరు వైద్యాధికారి డాక్టర్ ఆకురాతి శ్రీనివాసరావు, డాక్టర్ తులసి రాజేశ్వరి, డాక్టర్ ఎం ముజీబ్ షరీఫ్, ఆరోగ్య విస్తరణాధికారులు కొల్లి శ్రీనివాసరెడ్డి, తిరువీధుల సాంబశివరావు, సుభాని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.వి రోశయ్య, ఆరోగ్య పర్యవేక్షకులు పుట్టగుంట శ్రీనివాసరావు, ఆరోగ్య కార్యకర్తలు మల్లె హనుమంతరావు, మేకశంకరప్రసాద్, వాకావెంకటేశ్వరరావు గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐ కాలేజీలో అప్రెంటిషిప్ మేళా



నిజాంపట్నం, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ ఐటిఐ మరియు ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్స్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రభుత్వం ఐటిఐ నిజాంపట్నం నందు ఈనెల 11వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళ నిర్వహించబడునున్నట్లు జిల్లా కన్వీనర్ మరియు ప్రిన్సిపాల్ పి. ఉమామహేశ్వరి గురువారం తెలిపారు. అప్రెంటిస్ అవకాశాలను విద్యార్థులు సద్వినియ పరచుకోవాలిందిగా మరియు వివరాల కొరకు 8074516183 నెంబర్ కి సంప్రదించాలని ఆమె తెలియజేశారు.

## తడి, పొడి చెత్తను ఎందుకు వేరు చేయరు: కలెక్టర్



నగరం, మేజర్‌న్యూస్: తడి పొడి చెత్తను వేరు చేయకుండా ఎందుకు డంపింగ్ చేస్తున్నారని సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి మండిపడ్డారు. గురువారం నగరం-ముత్తుపల్లి రహదారిలో నగరం డంపింగ్ యార్డును పరిశీలించారు. ఇళ్ళ వద్దనే తడి, పొడి చెత్తను వేరు చేయకుండా చెత్త సేకరణ సిబ్బందికి అందజేస్తున్నారని ఎంపీడీఓ శ్రీనివాసరావు కలెక్టర్ వెంకటమురళి దృష్టికి తీసుకువచ్చారు. పారిశుద్ధ్య పరిరక్షణకై డంపింగ్ యార్డును ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బందిలేకుండా తగిన చర్యలు తీసికోవాలని, డంపింగ్ యార్డు నిర్వహణలో విఫలమైన సంబంధిత పంచాయితీ కార్యదర్శి, ఎంపీడీఓలపై చర్యలు తీసికోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంకటమురళి వెంట డిఎంహెచ్ఓ విజయమ్మ, డిడిఓ పద్మ, తహశీల్దారు నాంచారయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గంగరాజు కుటుంబానికి ఆర్థిక సాయం

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలో కనగాల గ్రామానికి చెందిన ఆలా గంగరాజు గురువారం ఉదయం మృతి చెందాడు. చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా ఏడుకొండలు ఆధ్వర్యంలో రేపల్లె పొలిటికల్ మేనేజర్ పుష్పరాజు కుమారస్వామి తన వంతు సహాయంగా ఆ కుటుంబ సభ్యులకు10,000 రూపాయలు గ్రామ టిడిపి నాయకులకు పంపగా వారు పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు రాము, ఆలా రాధాకృష్ణ , అస్మతుల్లా ,కరిముల్లా, ఆలా చిన్న ప్రసాద్, హర్షఫ్ అలీ ,మాచర్ల శ్రీను నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిపిఐ రాష్ట్ర మహాసభ విజయవంతం కోసం కళాజాత

కనిగిరి, మేజర్‌న్యూస్: సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు ఈనెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఒంగోలు పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నందున గురువారం కనిగిరి పట్టణంలోని గుజ్జుల యలమందరెడ్డి నగర్, హనీఫ్ నగర్, సుగుణమ్మ హాస్పిటల్ కూడలి, పామూరు బస్టాండ్ లోని కామ్రేడ్ గుజ్జుల యలమందరెడ్డి, సరళ దేవి స్థూపాల వద్ద కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పేద ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని నియోజక వర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్, సహాయ కార్యదర్శి వందిటి మోహన్, మండల కార్యదర్శి జిపి రామారావు, సహాయ కార్యదర్శి గులాం హుస్సేన్ రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డిలు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కాసింపీరా, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇర్ఫాన్, ప్రజానాట్యమండలి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్.రామకృష్ణ, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చిన్నం పెంచలయ్య, ప్రకాశం జిల్లా మహిళా సమైక్య అధ్యక్షులు అనంతలక్ష్మి, ప్రజానాట్య మండలి కళాకారులు శివయ్య గురప్ప, నాగరాజు, లక్ష్మి, ఓబులమ్మ, తేజ, సౌందర్య రజిని, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ మల్టీమీడియా కార్యవర్గం ఎన్నిక



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలో ఆదర్శ మల్టీమీడియా నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు గా అంగలకుదుటి కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శిగా నాగూర్ వలి ట్రెజరర్‌గా ఆంజనేయులు గౌరవ అధ్యక్షులుగా గుర్రాల రామ్మోహన్‌ను మరో ఆరుగురు సభ్యులను ఎన్నుకున్నట్లు అధ్యక్షులు అంగలకుదుటి కోటేశ్వరరావు తెలిపారు ప్రజా సమస్యలను అధికారులకు తెలియజేయుటలో ముందు ఉంటామని ప్రజా సమస్యల కొరకు అక్షరాన్ని ఆయుధంగా మార్చుకొని ముందుకు సాగుతామని కోటేశ్వరరావు తెలిపారు.

## బిజెపి నేత మాధవను సత్కరించిన కోటిరెడ్డి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన జిల్లా బిజెపి నేతల సమీక్ష కార్యక్రమానికి విచ్చేసిన పివిఎన్ మాధవ్‌ను జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ సభ్యులు దుంపా కోటిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో 20 సూత్రాల ఆర్థిక అభివృద్ధి చైర్మన్ లంకా దినకర్, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు, రాష్ట్ర బిజెపి నాయకులు వి.వి.శివారెడ్డి, టిడిపి నాయకులు జె.లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు సిహెచ్ అశోక్ కుమార్, కే.వాసు, పి.మురళి తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక చర్యలు

### మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: మునిసిపాలిటీలో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం పురపాలక సంఘం పరిధిలోని 3,4వ సచివాలయాల పరిధి లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ తమ విధివిధానాల పట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. శంఖవరం, చింతలపాలెం, ఎస్సి కాలనీ తదితర ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లను తొలగించి, మురుగు కాలువలను పారిశుధ్య కార్మికులతో శుభ్ర పరిచారమని తెలిపారు. ప్రజలు వ్యర్థాలను రోడ్ల మీద, డ్రైనేజ్ కాలువలలో వేయవద్దని,పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. పారిశుధ్యం, నీరు సరఫరా గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో నెలకొన్న సమస్యలను ప్రజల నుండి తెలుసుకుని త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్న కేశవులు, శానిటరీ సెక్రెటరీలు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 9న కాంగ్రెస్ ర్యాలీ సభను జయప్రదం చేయండి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రానున్న రోజుల్లో ఈ దేశానికి ప్రధానిగా రాహుల్‌గాంధీ ఎన్నిక కావడం తథ్యమని, ఈ దేశానికి ఈ రాష్ట్రానికి దిశ నిర్దేశం చేసే శక్తి ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందని, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలన్న, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్న, దేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుం దని నేడు చీమకుర్తి పట్నంలోని జే. అండ్.ఎం కన్వెన్షన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. ఈనెల 9 తేదీన చీమకుర్తి పట్నంలో జరిగే కాంగ్రెస్ పార్టీ ర్యాలీని సభను జయప్రదం చేయాలని సైదా కోరారు.సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నూతన సమన్వయకర్తగా నియమింపబడిన పసుమర్తి సుధాకర్ ఆరోజు పదవి బాధ్యతలు చేపట్టనున్నట్లు సైదా తెలిపారు. సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పసుమర్తి సుధాకర్ మాట్లాడుతూ 9వ తేదీ జరిగే కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అధ్యక్షత వహిస్తారని, కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జె.డి .శీలం మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్వలి, బాపట్ల డిసిసి అధ్యక్షులు ఆమంచి కృష్ణమోహన్, ప్రకాశం, బాపట్ల, గుంటూరు, చిత్తూరు జిల్లాల పార్టీ ఇన్చార్జ్ లు గౌతు సత్యేంద్ర బాబు, గడ్డం విజయపాల్, శ్రీపతి ప్రకాశం, ఈదా సుధాకర్ రెడ్డి, బాపట్ల మాజీ డిసిసి అధ్యక్షులు గంట అంజిబాబు జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజక వర్గాల పార్టీ సమన్వయకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. సంతనూతలపాడు నియోజక వర్గంతో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని ర్యాలీని, సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నం ప్రసన్న రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఈ దేశంలో దళితులకు మైనార్టీ వర్గాలకు రక్షణ ఏర్పడుతుందని ఆ వర్గాలు తప్పనిసరిగా కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తుమ్మల సుబ్బారావు, ఇరిగినేని వెంకట నరసయ్య, చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల వెంకటేశ్వర్లు, చీమకుర్తి పట్టణ అధ్యక్షులు కొప్పుల శివశంకర్, సంతనూతలపాడు మండల పార్టీ అధ్యక్షుడు దుంప ఎలమందరెడ్డి, చిరంజీవి, రాజవర్ధన్‌రావు, ఏసోబు, గర్నెపూడి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి పి-4 లక్ష్యం

### పి4పై సమీక్ష సమావేశంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ వరకుమార్



చీమకుర్తి,మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని పేదలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా పి -4 కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సంతనూతలపాడు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ వరకుమార్ తెలిపారు. గురువారం చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో పి-4పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీవో కే రాఘవేంద్ర అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి నియోజవర్గ స్పెషల్ ఆఫీసర్ వరకుమార్ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన పి-4 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో తాసిల్దార్ ఆర్ బ్రహ్మయ్య, ఎంపీడీవో కే రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, మండలంలోని విఆర్వోలు., పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ అడ్మిన్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



చిన్నగంజాం, మేజర్‌న్యూస్:చినగంజాం మండలం వెలుగు కార్యాలయంలో మండల ఏపిఎమ్ సుబ్బారావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కె.శారద అధ్యక్షతన జరిగిన చినగంజాం మండల సమాఖ్య సమావేశానికి బాపట్ల జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగ అడిషనల్ డిపిఎమ్ మోహన్ హాజరై ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఇ సందర్భంగా డిపిఎమ్ మోహన్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయంలో రసాయనాలు ఎక్కువ వాడకం వలన అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కుంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో మండల ఎపిఎమ్ సుబ్బారావు, మండల సమాఖ్య ఓబిలు, సిసిలు, విఓఏలు, ప్రకృతి వ్యవసాయ డివిజన్ మాస్టర్ ట్రైనర్ భారతి, యూనిట్ ఇంఛార్జ్ జయమ్మ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## మంచి పాలన అందిస్తున్న టిడిపి ప్రభుత్వం



పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి వర్గానికీ న్యాయం చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తున్నది టిడిపి ప్రభుత్వమని ముస్లిం సంక్షేమ సంఘంజిల్లా ఉపాధ్యక్షుడు, బూత్ ఇంచార్జి షేక్ హాజీగౌస్ అన్నారు. పట్టణంలోని బూత్ నం.267లో కేఎస్ఎస్ సభ్యులు బుడంగుంట్ల హరిత, బుడంగుంట్ల దనమ్మలతో కలిసి గురువారం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా హాజీగౌస్ మాట్లాడుతూ పింఛన్లు, రేషన్, ఆరోగ్యశ్రీ, అన్నదాత సుఖీభవ, నేరుగా లబ్ధిదారుల చెంతకు చేరుతుందన్నారు. మంచి పాలన అంటే ఇదే ఇది ప్రజలకు వివరించడమే మా బాధ్యత అని తెలిపారు.

## తల్లిపాలు బిడ్డకు ఆరోగ్య భద్రత



కనిగిరి, మేజర్‌న్యూస్: తల్లి పాలు బిడ్డకు ఆరోగ్య భద్రత అని సూపర్ వైజర్ సుమతి తెలిపారు .పట్టణంలోని 1, 2 వార్డులలో క్లబ్ అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా సుమతి మాట్లాడుతూ నిర్ణీత కాలం వరకు బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ద్వారా మంచి ఆరోగ్యం తోపాటు తల్లులు రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా ఉంటారని చెప్పారు. శిశువుకు తల్లిపాలు మొదటి టీకా అని వ్యాధి నిరోధక శక్తి పెంపొందిస్తుందని అన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రజని, అనురాధ, మల్లేశ్వరి, రిజ్వానా, వెంకట రత్నం, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని దర్శి ట్రాన్స్‌కో ఈఈ పి.శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఈఈ గురువారం పర్యటించారు. మండలంలోని శంకరాపురం, మారెళ్ళ, ఎదర బొప్పుడివారిపాలెం గ్రామాల్లో జరుగుతున్న ఆర్డీజి పనులను ఆయన పర్యవేక్షించారు. గ్రామంలో వినియోగదారులతో ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమంలో డిఈ రవికుమార్, ఏఈ అంకబాబు, లైన్మెన్ ఆంజనేయులు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



# చేనేత కార్మికులకు ప్రభుత్వం చేయూత



రేపల్లె, మేజర్‌న్యూస్: చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా చేనేతలకు శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక చేనేత రంగం అన్నారు. వ్యవసాయం తర్వాత వేలాది మందికి ఈ రంగం ఉపాధి కల్పిస్తోందన్నారు. నేతన్నలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం ప్రతి చేనేత కార్మికుడి కుటుంబానికి నెలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ భారాన్ని తగ్గించటం, త్రిఫ్ట్ ఫండ్ కింద ఏడాదికి రూ.5 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావటం శుభపరి ణామం అన్నారు. చేనేత రంగాన్ని అభివృ ద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మక ంగా నేతన్న భరోసా పేరుతో చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25 వేలు సాయం అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారని తెలిపారు.

**కన్స్యూమర్ కోపరేటివ్ స్టోర్‌కు ఏకగ్రీవంగా ఎన్నిక**

ఇసుకపల్లి కన్స్యూమర్ కో-ఆపరేటివ్ స్టోర్ ఇసుకపల్లి పాలకవర్గం యొక్క ఎన్నిక శివాల యం కళ్యాణ మండపంలో జరిగింది. ఏడు గురు సభ్యులు నామినేషన్ వేయగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘ ఎన్నికల అధికారి పి మురళీమోహన్ రెడ్డి తెలిపారు. అధ్యక్షులుగా దివి సీతారామయ్య, ఉపాధ్యక్షు లుగా వంగర వెంకటేశ్వ రరావు, డైరెక్టర్లు సాదు చంద్రశేఖర్, కొతరపు రాజేశ్వరరావు, అవ్వరు వెంకట సుబ్బా రావు, కొతరపు మాధవి, అడిగోపుల శ్రీలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి పి మురళీమోహన్ రెడ్డి తెలిపారు. అనంతరం రెవిన్యూ మంత్రి సోద రులు అనగాని శివప్రసాద్‌ను సంఘ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మేనేజర్ శోభన్ బాబు మాజీ డైరెక్టర్ నాంచారయ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.




## నూతన వరుడిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ముండ్లపాడు గ్రామంలో పీక్కిలి బుజ్జి కుమారుని వివాహ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వరుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, స్థానిక సర్పంచ్ కడియం శేషగిరి, సొసైటీ బ్యాంకు డైరెక్టర్ బొమ్మినేని వెంకటేశ్వర్లు, ఏఎంసి డైరెక్టర్ వినుకొండ ప్రేమ్ కుమార్, యూనిట్ ఇంచార్జ్ మండ్ల రంగనాయకులు, శివపురం మురళీ, మోడీగారి కృష్ణ, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి నేత బడేనాయబ్ రసూల్‌కు అభినందనలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలం పాడు పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి సీనియర్ నాయకులు షేక్ బడేనాయబ్ రసూల్ (చంద్రాపూర్, మహ రాష్ట్ర) పుట్టినరోజు సందర్భంగా గురువారం అభిమానులు, శ్రేయోభిలాషులు భారీస్థాయిలో పాల్గొని బడేనాయబ్ రసూల్‌కు జన్మదిన శుభాకాంక్షలు అభినందనలు తెలి పారు. ఈ సందర్భంగా కోవిలంపాడు పంచాయతీ ప్రము ఖులుగా సమాజసేవలు, ప్రజాసేవలు అందిస్తూ పలువు రికి ఆదర్శంగా నిలిచి తెలుగుదేశం ఆవిర్భావం నుండి టిడిపి అభివృద్ధికి తీవ్రమైన కృషిచేసి గత ఎన్నికల్లో కూట మి అభ్యర్థుల విజయానికి స్వంతఖర్చుతో పనిచేసి అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని పొందుతున్న బడేనా యబ్ రసూల్ రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఉగ్రనరసి ంహారెడ్డి ఆశీ స్సులతో మండలనా యకులు, పంచాయతీ ప్రజల దీవె నల తో మరింత పదవులు పొందాలని పలువురు అభిమా నులు బడేనాయబ్ రసూల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## దివ్యాంగుల సంక్షేమ శాఖ ప్రారంభం

బాపట్ల, మేజర్‌న్యూస్: దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆది శేషు విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ప్రారంభించారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి సువర్త మాట్లాడుతూ వారానికి మూడు రోజులు గురు, శుక్ర, శని వారాలు బాపట్ల జిల్లాలోనే దివ్యాంగుల సమస్యలు తెలుసుకోవ డానికి వారి యొక్క వినతి పత్రాలు తీసుకోవడానికి అందు బాటులో ఉంటామని తెలియజేశారు. కార్యాలయ ఏర్పాటు కు కృషి చేసిన దివ్యాంగులను తోటి దివ్యాంగులు సన్మానిం చారు. దివ్యాంగుల సంఘాల నాయకులు పీట్ల శ్రీనివాస్ రెడ్డి, కంది వెంకటరెడ్డి, చల్లారామయ్య, జోసెఫ్ రాంరెడ్డి, బాల సుందర్, రాజశేఖర్, మౌలాలి, కొండల్ తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నిధులతో గ్రామాభివృద్ధి



కర్లపాలెం, మేజర్ న్యూస్.గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే వేగేశన నిధులు ఉపయోగపడ్డాయని ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు అన్నారు. కర్లపాలెం మండలం నల్లమోతువారి పాలెం గ్రామంలోని చేతి పంపులు లేని నిరుపేదలకు ప్రజా ప్రయోజనార్థం పబ్లిక్ ప్లేస్ లలో ఉపయోగించుకొనుటకు 23 చేతి పంపులు కోసం బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కేటాయించిన నిధులను సంపూర్ణంగా ఉపయోగించి 23 చేతి పంపులు వేయటం జరిగిందని తెలిపారు. ఆర్ డబ్ల్యూస్ అధికారి ఏఈ బాషా నల్లమోతు వారి పాలెం గ్రామంలో వేసిన పంపులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ శాసన సభ్యుల ఆశయాలకు అనుగుణంగానే గ్రామంలో అన్ని వర్గాల పేదలను గుర్తించి చేతి పంపులు వేయటం జరిగింది అని తెలియజేశారు. గ్రామంలో సమగ్ర సర్వే ద్వారా ఇంకా కొంత మంది పేదలను గుర్తించామని మిగిలిన వారికి కూడా చేతి పంపులు వేయుటకు ప్రయత్నిస్తామని ఎంపీటీసీ తాండ్ర తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జి మునిపల్లె చిన్నా, నాయకులు కార్తీక్ యాదవ్, షరీఫ్ యాదవ్, లక్ష్మీనారాయణ మొదలగు వారు పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీగిరి పవిత్రోత్సవాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలను ఈ నెల 8వ తేదీ శుక్ర వారం నుండి 10వ తేదీ ఆదివారం వరకు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మి కుమారి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, ఆలూరు జై శంకర్ వెల్లడించారు. పవిత్రోత్స వాలలో భాగంగా ఈ నెల 8వ తేదీ శుక్రవారం ఉద యం శ్రీవారికి శుక్ర వార అభిషేకం, సహస్ర నామార్చన జరుగుతాయి. సాయంత్రం 6 గంటలకు విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, మేదినీ పూజ, మృత్సంగ్ర హణం, అంకురార్పణ, చతుర్వేద పారాయణ, రక్షాబం ధనం కార్యక్రమాలను నిర్వహిస్తారు. శ్రీవారి పవిత్రోత్స వాలలో పాల్గొనదలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు కోరారు.

## తల్లి పాలు పిల్లలకు గొప్ప ఔషధం: గొట్టిపాటి పూర్ణకుమారి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: తల్లి పాలు పిల్లలకు గొప్ప ఔషధంగా పనిచేస్తాయని మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణకుమారి అన్నారు. గురువారం జంపని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో పూర్ణ కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సూపర్వైజర్ అమృతవాణి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పూర్ణకుమారి మాట్లాడుతూ తల్లిపాలు తాగే పిల్లలు తెలివిగా ఉంటారని,సంపూర్ణ ఆరోగ్యంగా ఎదుగుతా రన్నారు.పిల్లలకు ఆరోగ్యం బాగుండకపోయినా తల్లిపాలు రోగ నిరోధక శక్తిగా పనిచేస్తాయన్నారు. అంగ న్వాడి కార్యకర్తలు గృహ సందర్శన ద్వారా గర్భవతులకు, తల్లులకు ఆరోగ్యపరమైన సూచనలను అందించా లన్నారు.సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఓ ఎ.లక్ష్మీదేవి మాట్లాడుతూ తల్లిపాల వలన కలిగే సత్ఫలితాలను తల్లులకు తెలియజే యాలన్నారు. కార్యక్రమంలో గర్భిణీలకు సీమంతాలు,పిల్లలకు అన్నప్రా సన కార్యక్రమాలను చైర్మన్ పూర్ణ కుమారి,సిడిపిఓ లక్ష్మీదేవి,సర్పంచ్ మరియమ్మ చేతుల మీదగా ఆశీర్వచ నాలను అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి సౌ మ్య,సర్పంచ్ మరియమ్మ,అంగన్వాడీ కార్యకర్తలు బసవ మ్మ,తిరుపతమ్మ,దుర్గ,సువర్ణ,కోటి లింగమ్మ,మేరీ కుమా రి,ఆశా కార్యకర్తలు,తల్లులు,గర్భవతులు పాల్గొన్నారు.



## దశ దినకర్మలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తాళ్లపల్లె గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి తండ్రి కీ.శే.సుబ్బారెడ్డి దశదిన కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారితో పాటు టీడీపీ నాయకులు ముత్తుముల కృష్ణకిషోర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, ముండ్లపాడు సర్పంచ్ కడియం శేషగిరి, కొమ్మునూరు సర్పంచ్ కర్నాటి రామ సుబ్బారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు హుస్సేన్ ఖాన్, కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ పీరా ఖాన్, మాజీ సర్పంచ్ గోపాలకృష్ణ, చేరెడ్డి జయరామిరెడ్డి, సయ్యద్ బాషా, దేశబోయిన రాజు, కంచర్ల కిరణ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## పాముల వారి వివాహంలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కృష్ణా థియేటర్ సమీపంలో విలేకరి పాముల వెంకట విజయ భాస్కర్ కుమార్తె చి.ల.సౌ అఖిల వివాహ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కాబోయే నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్లు బైలడుగు బాలయ్య, పూనూరు భూపాల్ రెడ్డి, జిల్లా బ్రాంచ్ మేనేజర్ ఐవి సుబ్బారావు, టీడీపీ నాయకులు ముత్తుముల కృష్ణకిషోర్ రెడ్డి, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, పట్టణ కౌన్సిలర్లు బూనబోయిన చంద్రశేఖర్, లోక్కు రమేష్, సర్పంచ్ రామసుబ్బారెడ్డి, మండ్ల శ్రీనివాసులు, క్రాంతి, సంపత్ రెడ్డి, వాడకట్టు రాము, పట్టణ నాయకులు, స్టాఫ్ శ్రీనివాసులు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తాటిపర్తి నోరు అదుపులో పెట్టుకో

**స్థాయికి మించి మాట్లాడితే ఊరుకోం, ముందు రాజకీయ పాఠాలు నేర్చుకో**

**జగన్ మెప్పు కోసం రోత విమర్శలు చేయడం మానుకో - ఐదేళ్ల పాలనలో వైపాలెంలో మీ అభివృద్ధి ఎక్కడ?**

**ఏడాదిలో మేము చేసిన అభివృద్ధిని చూపిస్తాం.. రండి**

**కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తే మళ్లీ గుణపాఠం తప్పదు**

**మీడియాతో టిడిపి ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు**



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్ : తాటిపర్తి నోరు అదుపులో పెట్టుకో, కూటమి ప్రభుత్వంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని టిడిపి ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు హెచ్చరించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌పై నిప్పులు చెరిగారు. నీ స్థాయికి మించి సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌పై విమర్శలు చేస్తే ఊరుకోబో మని స్పష్టం చేశారు. ఐదేళ్ళ జగన్ పాలనలో రాష్ట్రం ఏ గతి పట్టిందో అందరూ చూశారన్నారు. అందుకే దేశంలో ఏ పార్టీకి చెప్పని విధంగా రాష్ట్ర ప్రజలు గుణపాఠం చెప్పారన్నారు. ఏడాది కూటమి పాలనలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. పంచాయితీ రాజ్ నిధులు పక్కదారి పట్టా యని ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉంది. జగన్ హయాంలో పంచాయతీ రాజ్ శాఖలో ఎంత అవినీతి జరిగిందో ఒక్క సారి మీ పార్టీ పెద్దలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. దళితులు స్వచ్ఛంగా జీవించే హక్కు లేకుండా చేశారన్నారు. జగన్ పాలనను ప్రశ్నించిన వారిపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అక్రమ కేసులు పరిపాటిగా మారాయి. కార్పొరేషన్ల ద్వారా ఒక్క రుణం అయినా ఇచ్చారా.....? అని ప్రశ్నించారు. గత ఐదేళ్ల పాలనలో వైపాలెం నియోజకవర్గంలో మీ చేసిన అభివృద్ధి ఎక్కడ ఉందో చూపించాలని, ఏడాది పాలనలో మేము చేసిన అభివృద్ధి ఏంటో చూపిస్తాము రాండి అంటూ తాటిపర్తికి సవాల్ విసిరారు. ముందు నువ్వు రాజకీయ ఓనమాలు నేర్చుకోవాలని హితవు పలికారు. నోటికి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఎరిక్షన్ సూటిగా తాటిపర్తిని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ నాయకులు ఉన్నారు.

## చంద్రబాబుతోనే చేనేతలకు స్వర్ణయగం



**- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ -**

దర్శి, మేజర్‌న్యూస్: మారుతున్న కాలానికి అనుగుణంగా తమ నేతపనితో ప్రజల మనసులు గెలుస్తూ, కష్టాన్ని నమ్ముకొని బతికే నేత కార్మికుల సంతోషమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని నేత పనివార్ల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా టీడీపీ అనేక పథకాలు ఏర్పాటు చేసిందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ పేదలకు జనతా వస్త్రాల పంపిణీ చేపట్టి నేత కార్మికులకు చేతినిండా పని కల్పించారు. చంద్రబాబు పాలన నేతన్నలకు స్వర్ణయుగమనే చెప్పాలని కేవలం ఒక్క నేత కార్మికుల కోసమే చంద్రబాబు హాయాంలో 26 పథకాల వరకు అమలు చేయడం జరిగింది. వాటికి కొనసాగింపుగా 11 జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతన్నల సంక్షేమం కోసం రూ.5కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని చంద్రబాబు నిర్ణయించారని ఆమె తెలిపారు. మగ్గాల నిర్వహణకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వినియోగానికి వెసులుబాటు కల్పించారు. మరమద్దానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించడం జరుగుతుంది అని ప్రకటించారు. మన ప్రభుత్వం ఉచిత విద్యుత్‌కు ఏడాదికి ప్రభుత్వంపై 190 కోట్లు అదనపు భారమైనప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం నేతన్నను ఆదుకోవడమే లక్ష్యంగా మన ప్రభుత్వం ముందుకు వెళుతుంది అమరావతిలో చేనేత మ్యూజియం అధికారికంగా ప్రగఢ కోటయ్య జయంతి ఉత్సవాలు జరుగుతాయని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అన్నదాత అన్నం పెడితే నేతన్న నాగరికత నేర్పారు నేతన్న సంక్షేమానికి ఐటి విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు గ కృషి అభినందనీయ మని డాక్టర్ లక్ష్మి కొనియాడారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణానికి చెందిన మండల టిడిపి నాయకులు,సొసైటీ మాజీచైర్మన్ బత్తుల వెంకటాద్రి శ్రీమతి సుజాత దంపతుల కుమార్తె భాను వివాహ వేడుకల్లో గురువారం కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి,పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని పెండ్లికుమార్తె భానును ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెండ్లికుమారుని ఇంటికి వెళ్లి పెండ్లికుమారుడు కళ్యాణ్‌ను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర, మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, షీప్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు తోడేటి గోపి, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి,సర్పంచ్ పద్మావతి, నాయకులు యన్.సి.మాల కొండయ్య, బత్తుల రమణయ్య(సర్పంచ్), కామనబోయిన వెంకటస్వామి (సర్పంచ్), పునుగుపాటి రవికుమార్, ఆర్.కె.వలి, గుంటిమడుగు శ్రీనివాస వర్మ, బోయళ్ల నారాయణరెడ్డి, బొబ్బూరి రమేష్, తోట చిన్నా, బండారు వెంకటరామయ్య, పోకల రవిచంద్ర, బి.పూర్ణ, రేనాటి వెంకటేశ్వర్లు, వెంకట కొండయ్య, గురుకృష్ణ, ప్రసాద్, స్థానిక నాయకులు, అభిమానులు ఉన్నారు.

## నేడు మహాలక్ష్మమ్మ తల్లి తిరునాళ్ల




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉమా మహేశ్వరపురం గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి తిరునాళ్ల శుక్రవారం జరగనుంది. అందులో భాగంగా దేవాలయాన్ని రంగులతో శోభాయమానంగా అలంకరించారు. దేవాలయం ప్రాంగణం మొత్తం విద్యుత్ దీపాలతో అలంకరించారు. తిరునాళ్ల సందర్భంగా ఒక విద్యుత్ ప్రభను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా టిడిపి యువనేత నాయబ్ రసూల్ జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామపంచాయతీ ప్రముఖులు, టిడిపి నాయకులు, సమాజసేవ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఆపద్బాంధ వుడు షేక్ బడేనాయబ్ రసూల్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహిం చారు. బెంగుళూరు నగరంలో అభిమానులు బడే నాయబ్ రసూల్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. అనంతరం స్థానిక బెతేల్ చైల్డుకేర్ అనాధ ఆశ్రమంలో 60మంది పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజసేవలు చేస్తూ ఆదర్శంగా నిలిచి ప్రజలకు అన్ని విధాలా సహకరించి అన్నివర్గాల ప్రజల అభిమానాన్ని పొందుతున్న బడేనాయబ్ రసూల్ అందరి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ప్రశాంతంగా ఉండాలని ప్రజలకు మరిన్ని సేవలు అందించడానికి ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటూ నాయబ్ రసూల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలువుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో రుసుం మున్నా, మహబూబ్ బాషా, సన్నీ, షేక్ కరీముల్లా, సైదులు, అనిల్ తదితరులు ఉన్నారు.

## శుభకార్యాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్









పంగులూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని పలు గ్రామాల్లో శుభకార్యాల్లో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ముప్పవరం గ్రామంలో చింతల నాగేశ్వరరావు కుమార్తె కావ్య వివాహం సందర్భంగా గురువారం మంత్రి గొట్టిపాటి వారి నివాసానికి వెళ్లి నూతన వధువు కావ్యను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేశారు. గ్రామంలో నార్నె భాస్కరావు కుమారుని వివాహం సందర్భంగా మంత్రి రవికుమార్ హాజరై నూతన వరుడు పవన్ కుమార్‌ను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలపారు. మండలంలోని జాగర్లమూడి వారిపాలెం గ్రామంలో కేతినేని శివపార్వతి - వేణుగోపాలస్వామి దంపతుల ఏకైక కుమార్తె లిఖిత వివాహం సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై నూతన వధువు లిఖితను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపారు. జాగర్లమూడివారిపాలెం గ్రామస్తులు గోనుగుంట్ల హనుమంతరావు సతీమణి సుశీల ఇటీవలే చేతికి శస్త్రచికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకోవడంతో గురువారం రవికుమార్ వారి నివాసానికి వెళ్లి సుశీలని పరామ ర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, రావూరి రమేష్, మాజీ డైరీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు, గరిమిడి జగన్మోహన రావు, బోరెడ్డి ఓబుల్‌రెడ్డి, చిలుకూరి వెంకటేశ్వర్లు, అద్దంకి నియోజకవర్గ టీడీపీ ఎస్సీసెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, దాసరి హనుమంతరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు వేల్పుల మరియదాసు, గొట్టిపాటి నరేంద్ర పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## మాదకద్రవ్యాలు సమాజానికి ప్రమాదకరం

### కదిరి బాబురావు కళాశాల విద్యార్థులకు అవగాహన



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సమాజంలో మత్తుపదార్ధాలు నిషేదించి డ్రగ్స్ రహిత సమాజానికి విద్యార్థులు కృషి చేయాలని యస్ఐ యం.వెంకటేశ్వర నాయక్ అన్నారు. మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ ఉద్యాన కళాశాలల విద్యార్థులకు మత్తుపదార్ధాల వలన కలిగే నష్టాలు ప్రమాదాలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మీద యస్ఐ యం.వి.నాయక్, విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్ధసారధి పాల్గొన్నారు. ఈసందర్భంగా యస్ఐ మాట్లాడుతూ మత్తుపదార్ధాలకు మద్యానికి యువత దూరంగా ఉండాలని డ్రగ్స్ వలన ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా సమాజంలో మనిషికి విలువ లేకుండా పోతుందని విద్యార్థులు డ్రగ్స్ రహిత సమాజానికి కృషిచేసి గ్రామాల్లో ప్రజలకు డ్రగ్స్ అలవాటు వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించాలని అన్నారు.అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉన్నత విద్యను అభ్యసించి మంచిపేరు ప్రతిష్ఠలు పొందాలని బాల్యవివాహాల నిరోధానికి ప్రత్యేకశ్రద్ధ వహించాలని విద్యార్థులు సోదరభావంతో ఉండాలని ఇబ్బందులు ఎదురైతే పోలీసువారికి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో యస్ఐ వెంకటేశ్వర నాయక్, కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కదిరిపార్ధసారధి, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పి4 కుటుంబాల సర్వేపై సమీక్ష



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బంగారు కుటుంబాలను గుర్తించడానికి నిర్వహిస్తున్న సర్వేమీద గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కనిగిరి డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులతో డిఎల్ డిఓ మాట్లాడుతూ మండలంలో గుర్తించిన 210 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మండలంలోని అన్నిపంచాయతీల పరిధిలో బంగారు కుటుంబాలను గుర్తించడానికి సర్వేప్రక్రియ పూర్తిచేయాలని గుర్తించిన బంగారు కుటుంబాలకు మార్గదర్శకులను గుర్తించి దత్తత కార్యక్రమం పూర్తి చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ రమణయ్య, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించాలి : కిరణ్ కుమార్‌రెడ్డి

### రిమ్స్‌లో 'రండి టీ తాగూతూ మాట్లాడుకుందాం'

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఒంగోలు ప్రభుత్వ వైద్యశాల రిమ్స్ కాంపౌండ్‌లో 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమం చేపట్టారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వర కుమార్, టౌన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కునికి శ్రీనివాసరావు, జల్లా చంద్రశేఖర్, అంకబాబు మహిళా విభాగం అధ్యక్షురాలు రజిత మానస, సుమతి, ప్రసన్న కుమారి, ప్రసన్న శేషవర్ధని, శ్రీలక్ష్మి నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యమే ధ్యేయంగా కూటమి పాలన

**మొదటి పేజీ తరువాయి** అందించేందుకు సీఎంఆర్ నిధులు పేదలకు అండగా నిలుస్తున్నాయని దేశంలో ఎక్కడా లేనివిధంగా గడచిన సంవత్సర కాలంలో సీఎంఆర్‌ఎఫ్ ద్వారా 400 కోట్ల రూపాయలు ప్రజా ఆరోగ్యానికి అండగా ఉన్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన 16 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు మరో 34 లక్షల రూపాయలకు సంబంధించిన ఎల్‌ఓసి లను బాధిత కుటుంబాలకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల టిడిపి సీనియర్ నాయకులు చేవూరి వాసు రెడ్డి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు పుట్ట వారి పాలెం సర్పంచ్ సన్నె బోయిన గురుయాదవ్ సొసైటీ చైర్మన్ కొప్పాక కొండలు కంచేటి మురళి నాగుబోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కూటమి పాలనలోనే అభివృద్ధి సాధ్యం







**మొదటి పేజీ తరువాయి** పొగాకు పంటపై ఫైన్‌లు ఎత్తివేయాలని రైతులు ఆయనను కోరారు. ట్రంప్ వేస్తున్న అధిక టారిఫ్‌ల వల్ల ఆక్వా రైతులు నష్టపోతున్నారని, శనగకు కూడా గిట్టుబాటు ధర లేకుండా ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. దీనిపై స్పందించిన మాధవ్ గతంలో పొగాకు పంటపై అధిక లాభాలు రావడంతో ఈ ఏడాది అందరూ అధికంగా పండించడం వల్ల ఇబ్బందులు వచ్చాయన్నారు. కర్ణాటక తరహాలో మన రాష్ట్రంలో కూడా అపరాద రుసుం ఎత్తేసి, మొత్తం పొగాకు కొనే విధంగా చూస్తామని చెప్పారు. ట్రంప్ వేస్తున్న సుంకాలపై కూడా ఆయన మాట్లాడారు. ఆక్వా రైతులు వనామ రకం మాత్రమే కాకుండా వేరే కల్చర్లు కూడా రైతులు చేపట్టాలని ఆయన సూచించారు. శనగకు కూడా గిట్టుబాటు ధర వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు.

**కార్యకర్తలతో సమావేశం**

పర్యటనలో భాగంగా ఛాయ్ పే చర్చలో పాల్గొన్న అనంతరం మాధవ్ ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక పాత కూరగాయల మార్కెట్ వద్ద నుంచి ఎంఎస్ ఫంక్షన్ హాల్ వరకు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున శోభయాత్రలో పాల్గొని రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యర్తలు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. వారి నినాదాలతో, అడుగడుగున బీజేపీ జెండాలతో ఒంగోలు నగరం కాషయవనంగా, కోలాహలంగా మారింది. అనంతరం ఎంఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తలతో పివిఎన్ మాధవ్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. వారికి దిశానిర్దేశం చేశారు. రానున్న రోజుల్లో నామినేటెడ్ పదవులు రాబోతున్నాయని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం మూడు పార్టీలు కలిసే పోటీ చేసే దిశగా ముందుగా వెళ్తున్నట్లు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలో విజయం సాధించడం ద్వారా క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేద్దాం అని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాకు చెందిన కొంతమంది డాక్టర్లు బీజేపీ పార్టీలో చేరారు. పీవీఎన్ మాధవ్ వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మోడీ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు, అభివృద్ధి చూసి పార్టీలో చేరినట్లు పలువురు వెల్లడించారు.

**వెలుగొండ పూర్తి చేస్తాం**

ప్రకాశం జిల్లా పర్యటలను విచ్చేసిన మాధవ్ మీడియా సమావేశంలో పలు విషయాలపై మాట్లాడారు. ప్రకాశం జిల్లా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు. ఈ పర్యటనలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వాటికి పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఒంగోలు అభివృద్ధికి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన అన్నారు. కొత్తపట్నం సమీపంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం కోసం రూ.460 కోట్లు కేటాయించారని, రైల్వే స్టేషన్‌ని కూడా అమృత్ రైల్వే స్టేషన్ జాబితాలో చేర్చిన కేంద్రాన్ని కూడా అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఒంగోలు జాతి గిత్తలను కాపాడేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రకాశం జిల్లాలో ముఖ్యమైన ప్రాజెక్టుల్లో ఒకటి వెలుగొండ అని దాన్ని కూడా త్వరిగతిన పూర్తిచేసే ప్రయత్నాలు జరుగుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై మండిపడ్డారు. పరిపక్వత లేకుండా మాట్లాడుతున్నాడని అన్నారు. ఎలక్షన్ కమిషన్‌పై రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నిరాధారమని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో జరిగిన అవి నీతిపై కూడా సమగ్ర విచారణ జరుపుతున్నామని, ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని ఆయన అన్నారు. అనంతరం జిల్లా పర్యటనలో భాగంగా పలువురు ప్రముఖులతో మేధావుల సదస్సు నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్, ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, జిల్లా మాజీ అధ్యక్షులు శివ రెడ్డి, ప్రకాశం జిల్లా ఇంచార్జ్ పి. రవి శంకర్, బాపట్ల జిల్లా ఇంచార్జీ కృష్ణ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొద్దిలూరి ఆంజనేయులు, బిజెపి జిల్లా ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# త్వరలోనే బర్లీ రైతుల ఖాతాల్లో నగదు జమ



**మొదటి పేజీ తరువాయి** ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బర్లీ రైతులకు సమస్య వచ్చిన వెంటనే ప్రభుత్వం స్పందించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలో ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పటివరకు 8,000 మంది రైతుల నుంచి పది మిలియన్ల (కోటి కిలోలు) పొగాకు కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. బాపట్ల జిల్లాలో 30 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని రెండు నెలలుగా బర్లీ పొగాకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రకాశం జిల్లాలో 423 మంది రైతుల నుంచి 8.9 మిలియన్ల పొగాకు, బాపట్ల జిల్లాలో 4293 మంది రైతుల నుంచి 6.7 మిలియన్ల, పల్నాడు జిల్లాలో 1032 మంది నుంచి 1.1 మిలియన్ల పొగాకు కొనుగోలు చేశామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు. ఇంకా 30 మిలియన్లు ఉండే అవకాశం ఉందని చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తామని ఈ ప్రక్రియ నిరంతరం సాగుతుందన్నారు. ప్రతిరోజు ప్రతి కేంద్రంలో 500 కింటాలు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఎంతో ఉదార స్వభావంతో రైతుల కష్టాలకు చెల్లించి ముఖ్యమంత్రి సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మార్కెట్లో పొగాకు కొనుగోలు చేసే పరిస్థితి లేని సమయంలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలుకు నిర్ణయం తీసుకుందన్నారు. రైతులందరూ నలుపు పచ్చి కుళ్ళిపోయిన తుగాకును తొలగించి గ్రేడింగ్ వారీగా తీసుకొస్తే 90 శాతం ఒరిజినల్ పొగాకు మంచి రేటు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రైతులందరూ సున్నిత అంశాన్ని గమనించి 90శాతం ఒరిజినల్ పొగాకును గ్రేడింగ్‌లో ధర పడిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల కోసం ప్రభుత్వం చేసే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలి విడతలో చిన్న సన్నకారు రైతులకు ప్రాధాన్యతమిచ్చామని, తర్వాత 40 కింటాలు కొనేలా వీలైనంత వరకు ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వంతోనే చేనేతల అభివృద్ధి



**మొదటి పేజీ తరువాయి** కలిగేలా నాలుగు పథకాలకు సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా ఏడాదికి మార్గాలపై నేసే నేతన్నలకు రూ.15 వేలు, మర మార్గాలపై ఆధారపడిన వారికి రూ.32 వేలు ఆదా అవుతుందన్నారు. నేతన్న భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ.25 వేలు అందజేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోనున్నారన్నారు. చేనేత వస్త్రాలపై 5 శాతం రియింబర్స్ మెంట్ అందజేయనున్నామన్నారు. త్రిఫ్ట్ నిధులు మంజూరు చేశామన్నారు. ఇప్పటికే 50 ఏళ్లు నిండిన 93 వేలకు పైగా నేతన్నలకు రూ.4 వేల పెన్షన్లు అంద జేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఉగ్ర నరసింహారెడ్డి,ఏలూరు సాంబశివరావు, వేగేశన నరేంద్ర వర్మ, ముత్తుముల అశోక్ రెడ్డి, దర్శి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి, మరిటైమ్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, జిల్లా కలెక్టర్ వెంకట మురళి, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అధిక సంఖ్యలో చేనేతలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం: ఎరిక్షన్‌బాబు




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: 20 లక్షల ఉద్యోగాలే కూటమి: ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తు న్నారని, గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. గురువారం పెద్ద దోర్నాల స్థానిక భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాల నందు, ఏపీ స్కిల్ డెవలప్మెంట్, కళాశాల యాజమాన్యం సయుక్తంగా ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలకు గూడూరి ఎరిక్షన్ బాబుముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో 11 కంపెనీలు హాజరు కాగా 124 మంది హాజరవ్వగా. 80 మంది సెలెక్ట్అయ్యారు. నిరుద్యోగ యువత హాజరుకాగా, 11 కంపెనీల వారు దాదాపు 80 మందిని ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేసి, ఆఫర్ లెటర్స్‌ను అందజేశాయి. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కష్టపడి చదివించిన తల్లిదం డ్రుల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించి ఉద్యోగాల వేటలో యువత పరుగులు తీయాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ రమాదేవి. ఎంఈఓ బి.మస్తాన్ నాయక్, ఉద్యోగ మేళా, ఏపీఎస్సీఎస్ఎసి సిబ్బంది ఈ.శ్రీనివాసాచారి, సిల్క్ హాట్ కో ఆర్డినేటర్స్ ఎస్కే ఫిరోజ్ గాంధీ, విజయ కుమారి, పంచాయతీ సెక్రెటరీ శివ కోటేశ్వరరావు, తెలుగుదేశం మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి, వెంకట మురళి, ఒంగోలు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు ఎస్కే మాబు, మైనార్టీ నాయకులు ఎస్కే మంజూరు, తెలుగు యువత నాయకులు బట్టు రితిక్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జంగిలి పిచ్చయ్య, మాజీ సర్పంచ్ వెచ్చ హరి గోపాల్, తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ శేషాద్రి, టి.ఎన్.టి.యు.సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, ఎస్సీ సెల్ నాయకులు చంటి, ఈ.దేవయ్య, దేసు నాగేంద్రబాబు, కటికల దానం, ఎలకపాటి చెంచయ్య, తంగిరాల చెన్నారెడ్డి, రామ్ శెట్టి కృష్ణ, బి.ఎం.డిగ్రీ కళాశాల సిబ్బంది పవన్ కుమార్ రెడ్డి, ఎస్‌కె బాషా పాల్గొన్నారు.



## ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు అభినందన సభ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల హైస్కూల్ రోడ్‌లోని శాఖాగ్రం థాలయంలో నూతనంగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థులకు ఘన సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ లు డి. దానమ్మ, అంగల కుదిటి ప్రసాద్ మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస్తకా లు చదువుతూ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులు పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. గ్రంథాలయం ఉపయోగించుకొని ఎందరో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని అన్నారు. అనంతరం ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు సాధించిన ఎనిమిది మంది విద్యార్థులని ఉద్యో గాలు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథా లయాలు సద్వినియోగం చేసుకోని లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న లైబ్రరీ యన్ ధానమ్మకు పలువురు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జి.యలమందా రెడ్డి, ఏ.నాగ వీరభద్రచారి, బత్తుల బ్రహ్మారెడ్డి, వడలి రాధాకృష్ణ, చుండూరు కృష్ణమూర్తి, పవని భాను పాల్గొన్నారు.



## రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్‌ని కలసిన బిజెపి నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర అధ్యక్షులు పివియన్ మాధవ్‌ని ఒంగోలు బీజేపీ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు నరాల శ్రీనివాస రెడ్డి కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు శివపురం రవి కుమార్, డి.మహేష్, నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు తీసుకోవాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: డీడీఓ డాక్టర్ శ్రావణ్య సూచించారు. గురువారం మండల పరిధిలోని మోళ్ళ గుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్, హెల్త్ డిపార్ట్మెంట్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పౌష్టికాహారం, మెట్రనల్ చైల్డ్, రిప్రొడక్టివ్ హెల్త్, అడాల్సెంట్ గర్ల్స్ 4 అంశాల పై డీడీఓ డాక్టర్ శ్రావణ్య అధ్యక్షతన కన్వర్జెన్స్ వర్క్ షాప్ విత్ ఎ యన్ యం, ఆశ వర్కర్స్, అంగన్వాడి వర్కర్స్ తో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్య మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బేబీ నుంచి 5 సంవత్సరాల బాలలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు గురించి గర్భిణీ స్త్రీలు ప్రసవం అయిన తరవాత తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. అలాగే గర్భిణీ గా ఉన్న స్త్రీలు రోజు కి వచ్చి ఎంత ఆహారం తీసుకోవాలో బాలింత లు ఎంత ఆహారం తీసుకోవాలో చెప్పారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ కోఆర్డినేటర్ ఝాన్సీ హెల్త్ సూపర్వైజర్ ప్రేమ కుమారి, రంగారావు అంగన్వాడి వర్కర్స్ ఏ ఎన్ ఎం ఆశ వర్కర్స్, ఎంపీ హెచ్ సిబ్బంది తదితరు పాల్గొన్నారు.



## అపోలో స్పెక్ట్రా హాస్పిటల్‌లో మెరుగైన వైద్యసేవలు

చీరాల, మేజర్‌న్యూస్: అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ ద్వారా చీరాల ప్రాంతంలో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవి కిరణ్ అన్నారు. చీరాల అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యవసర, ట్రామా కేసుల వైద్యము కోసం గుంటూరు, విజ యవాడ వంటి నగరాలకు వెళ్లే అవసరము లేకుండా పూర్తి స్థాయి ఆధునా తన టెక్నాలజీతో వైద్యం అందజేస్తున్నామన్నారు. బీమా పాలసీలతో రోగులకు నగదు రహిత వైద్య సదుపాయాలు కలిపిస్తున్నామని చెప్పారు. ప్రధానంగా అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ కింద రామపురం, వీరన్నపాలెం అనే రెండు గ్రామాలను దత్తత తీసుకున్నామని చెప్పారు. ఏదాది పాటు ఆదరించిన చీరాల ప్రజలు భవిష్యత్‌లో కూడా సహకారం కోరారు. సమావేశం డాక్టర్ నిరుపమ, డాక్టర్ గోపి వర్మ, డాక్టర్ ఫణికుమార్, డాక్టర్ వంశీ, డాక్టర్ రంగనాథ్, డాక్టర్ లత శ్రీ, డాక్టర్ సరోజిని నాయుడు, డాక్టర్ సజ్జ, డాక్టర్ కార్తీక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఎయిడెడ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని వినతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్ ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు లో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా జాయిన్ అయిన అనకరి సైమన్ విక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఎయిడెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన సలహాదారుడు మురళీకృష్ణ,రాష్ట్ర ట్రెజరర్ పాటిబండ్ల లాబాను, అనంతరము గవర్నమెంట్ జూనియర్ కళాశా లలో మాదిరిగా ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని అలాగే ఉచిత పాఠ్య పుస్తకాలను ఎయిడెడ్ కళాశాలలోచదివే విద్యార్థులకు కూడా ఇవ్వాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. సిఇఓ ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఎయిడెడ్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఈ రెండు పథకాలను అమలు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటిబండ్ల లాబాను ట్రెజ రర్, మురళీకృష్ణ చీఫ్ అడ్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: జూలై 31 వ తేదీన జరిగిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ హెడక్ కమిటీ ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం గిరిజన గురుకుల పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మా పెద్ద దోర్నాల పాఠశాల ఏపిటిడబ్ల్యుఆర్ స్కూల్ (బాయ్స్) నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపిక అయ్యారు. జె.ధనరాజ్ నాయక్ అండర్ 18 షాట్ పుట్ ద్వితీయ స్థానం, 400 మీటర్ వి.మల్లికార్జున నాయక్ 60 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించారు. గెలుపొందిన ఈ విద్యా ర్థులు బాపట్ల జిల్లా చీరాలలో ఈనెల 9, 10, 11వ తేదీల్లో జరిగే 36వ రాష్ట్రస్థాయి జూని యర్ సౌత్ జోన్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక అవడంజరిగింది. గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎస్.పెంటన్న, ఫిజికల్ డైరెక్టర్ పి.తులసి నాయక్, జి.ప్రతాప్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

## అద్దంకి ఎంఈవో-2గా శ్రీనివాసరావు



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి ఎంఈవో–2గా చక్రాయపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు కె.వి శ్రీనివాసరావును నియమించారు. గతంలో ఇక్కడ పని చేసిన బి. సుధాకరరావు జూన్ లో ఉద్యోగ విరమణ చేశారు. ఆమేరకు ఇంకొల్లు ఎంఈవో ఏ.శ్రీనివాసరావు ఇప్పటి వరకు అదనపు బాధ్యతలు నిర్వహించారు. తాజాగా కేవీ శ్రీనివాసరావు ను పూర్తి అదనపు బాధ్యతలతో నియమించారు. శు క్రవారం ఉదయం మండల విద్యావనరుల కేంద్రం వద్ద బాధ్యతలు స్వీకరిస్తారని చీరాల ఉపవిద్యాధికారి డి.గంగాధరరావు తెలిపారు.

## గుంబూషియా చేప పిల్లలను వదిలిన కమిషనర్



బాపట్ల టౌన్ మేజర్ న్యూస్: పురపాలక సంఘ పరిధిలోని 3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ జనావాసాల మధ్య కొన్ని రోజుల నుండి నిలువ ఉన్న నీటి కుంటల నందు దోమల వృద్ధి అధికంగా ఉండడం దృష్టిలో ఉంచుకొని వాటి వలన ప్రమాదకర వ్యాధులైన డెంగ్యూ, మలేరి యా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ప్రబల కుండ దోమలు వృద్ధి చెందకుండా దోమల లార్వాను తినే గుంబూషియా చేప పిల్లలను మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి నీటి కుంటల నందు విడుదల చేసారు. వీటి ద్వారా కీటక జనిత వ్యాధులను నివారించవచ్చని కమి షనర్ అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సి.హెచ్ కరుణా, సిబ్బంది పాల్గొన్నారు.



## పెండ్లికుమారుని ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఉగ్ర

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని జంగం వారిపల్లె గ్రామానికి చెందిన మండల టిడిపి నాయకులు గెనుపుల శ్రీనివాసులురెడ్డి, హైమావతి దంపతుల కుమారుడు మహేష్ రెడ్డి వివాహ వేడుకల సందర్భంగా గురు వారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పలువురు నాయకులు పాల్గొని పెండ్లికుమారుడు మహేష్ రెడ్డిని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర వెంట మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

## కోటమ్మకు టిడిపి నేతలు నివాళి



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి తల్లి కీ.శే.ఇర్రి కోటమ్మ పెద్ద ఖర్మ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, పట్టణ టిడిపి అధ్యక్షుడు సయ్యద్ అమీర్ బాబు, మాజీ సి.యస్.పురం సింగిల్ విండో చైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ కావేటి సుబ్బయ్య, పట్టణ టిడిపి కార్యదర్శి నోస్సం నాగేంద్ర చారి, పంచా యతీ పాలకవర్గ సభ్యులు పిడుగు శ్రీను, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్, అంచూరి వెంకటరెడ్డి, ఓగురి నరసింహ రావు, మాలపాటి వెం కటేశ్వర్లురెడ్డి, పేరం రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# గ్రేడింగ్ చేసి పొగాకు తేవాలి

## రిజెక్ట్ చేసే ప్రసక్తే లేదు.. ప్రతి రైతు పంట కొనుగోలు చేస్తాం

## వెల్లంపల్లి కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఎమ్మెల్యే ఏలూరి





పర్చూరు, మేజర్‌న్యూస్: కష్టాల్లో ఉన్న అన్నదాతలను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం బర్లీ పొగాకు కొనుగోలు ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని, అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గురువారం మద్దిపాడు మండలం వెల్లంపల్లి లో రైతులతో కలిసి బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులు తీసుకువచ్చిన పొగాకు చెక్కుల తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ రైతాంగాన్ని ఆదుకోవాలని సంకల్పంతో కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం దిశగా అడుగులు వేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల నుంచి ప్రభుత్వ ఆధ్వర్యంలో నేరుగా మార్కెట్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోలు ప్రక్రియ చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతుల పట్ల ఉన్న అభిమానానికి నిదర్శనం అన్నారు. రైతులు ఎవరు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. రైతులందరూ సమయ మనం పాటించి పంటను తీసుకురావాలన్నారు. ప్రతి రైతు పొగాకును గ్రేడింగ్ చేసి తీసుకు రావాలని పిలుపునిచ్చారు. రైతులను ఆదుకోవాలని లక్ష్యంతోనే కొనుగోలు నిర్ణయం తీసుకున్నామని గ్రేడింగ్ చేస్తే కంపెనీ రిజెక్ట్ సిఆర్ ఉండమన్నారు. ప్రతి రైతు పంట కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, సీనియర్ బయ్యర్ సుబ్రహ్మణ్యం, ఇంకొల్లు మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, ఇంకొల్లు పట్టణ అధ్యక్షుడు వల్లేరు మార్క్, ఇంకొల్లు పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి శ్రీనివాసరావు, రైతులు గంటా బాబు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ కలెక్టర్లను ఆదేశించారు. గురువారం సాయంత్రం విజయవాడ ఏపీ సచివాలయంలోని సి.ఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జిల్లా కలెక్టర్లతో వర్చువల్‌గా సమావేశమై పీ4 కార్యక్రమం అమలు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు, ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలు, జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికలు, జిల్లాల్లో పిపిపి విధానంలో ప్రాజెక్టులు, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, డాక్యుమెంట్ అప్లోడ్ ఏజెంట్ స్పేస్ తదితర అంశాలపై తదితర అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఒంగోలు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, డిఆర్‌డిఎ పిడి





నారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, సిపిఓ స్వరూపరాణి, ఎపిఐఐసి అధికారులు తదితర పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్ ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుకు అవసరమైన భూములను గుర్తించాలని, రోడ్లు, పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పి 4 కార్యక్రమం అమలుపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ, సేవా కార్యక్రమాలను నూరుశాతం అమలు చేసి ప్రజలనుండి సానుకూల అభిప్రాయాలు కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఏపిలో చీకటి దుకాణాలపై తీసుకుంటున్న చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో చీకటి దుకాణాలపై తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఏపిలో రాష్ట్రంలో సరైన ప్రమాణాలు పాటించని చీకటి దుకాణాల గురించి సర్వే, గత అయిదేళ్లలో నిర్వహించిన దాడులు, వాటిని నిర్వహిస్తున్న కంపెనీలు, వసూలు చేసిన జరిమానాలు, నిబంధనలు పాటించని కంపెనీల నిలుపుదల, అవగాహనా సదస్సుల గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ రైల్వే శాఖ సహాయక మంత్రి బి.యల్.వెర్మ వివరణ ఇచ్చారు. 2024-25లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారు మార్కెటులో ఆన్ లైన్ వ్యాపారం, త్వరిత వాణిధ్య కంపెనీల ద్వారా అమ్మే వస్తువుల కార్యకలాపాలపై పర్యవేక్షణ చేసి, నాణ్యత నియంత్రణ ఆదేశాలు ననుసరించి 344 నమూనాలు సేకరించి, చెల్లుబాటుకాని 142 నమూనాలను గుర్తించినదని తెలిపారు. 2024-25 నుంచి దేశంలో నిబంధనలు ఉల్లంఘించిన 22 ఆన్‌లైన్, వాణిజ్య కంపెనీలపై దర్యాప్తులు జరిగాయని, అందులో డిల్లీ, హర్యానా, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలో మూడు చొప్పున, రాజస్తాన్, తమిళనాడు రాష్ట్రాలలో రెండు చొప్పున గుజరాత్, ఒడిశ, తెలంగాణా, ఉత్తరప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్ ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో ఒకటి చొప్పున ఆన్‌లైన్, వాణిజ్య కంపెనీలు వున్నాయని, అందులో 14 అమెజాన్ కంపెనీవి, 7 ఇన్స్టా కార్ట్ కంపెనీవి, 1 బ్లిన్ కిట్ కంపెనీది వున్నాయని తెలిపారు. ప్రింట్, సామాజిక, ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా ఇన్‌స్టా గ్రాం, ఫేస్‌బుక్‌పై ఆన్‌లైన్ వ్యాపారానికి అవసరమైన ప్రమాణాల గురించి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు కేంద్రమంత్రి తెలియజేశారు.

# చేనేత ఉత్పత్తులను ఆదరిద్దాం: జెసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: చేనేత ఉత్పత్తులను ఆదరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చేనేత కార్మికులతో కలెక్టరేట్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్వదేశీ ఉద్యమంలో చేనేత ఉత్పత్తులు కూడా కీలకపాత్ర పోషించాయన్నారు. కాలపరీక్షను ఎదుర్కొని నిలబడిన చేనేత రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. చారిత్రక విశిష్టత కలిగిన చేనేత తరంగాన్ని ఆదుకునేలా ప్రభుత్వం విద్యుత్తు, జీఎస్టీ రాయితీతోపాటు చేనేతకారుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు. చేనేత సొసైటీలకు ఆప్కో నుంచి రావాల్సిన బకాయిలు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి సోమవారం



కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ సందర్భంగా చేనేత ఉత్పత్తులను సొసైటీలు విక్రయించుకునేలా అవకాశం కల్పిస్తామని ప్రకటించారు. మరో స్వాతంత్ర్య ఉద్యమంలాగా చేనేత ఉత్పత్తులను ఆదరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎల్.డి ఎం.రమేష్ మాట్లాడుతూ చేనేతకారులకు ముద్ర రుణాలు త్వరగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. చేనేత, జౌళి సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రఘునందన్ మాట్లాడుతూ జిల్లాలో 50 ఏళ్లు పైబడిన 1762 మంది చేనేత కార్మికులు నెలకు రూ.4 వేలు చొప్పున ఎన్టీఆర్ పెన్షన్ కానుక పొందుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏడుగురు చేనేతకారులను జాయింట్ కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వి.భీమయ్య, డెవలప్మెంట్ ఆఫీసర్ ఏ.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డెవలప్మెంట్ ఆఫీసర్ టి.వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. దీనికి ముందుగా ప్రకాశం భవనం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీని డిఆర్ఓ బి.చినఓబులేసు ప్రారంభించారు. చేనేత రంగ విశిష్టతను ఆయన కొనియాడారు.

# రీసర్వేలో పొరపాట్లకు తావులేకుండా చూడాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాల్లో చేపడుతున్న రీ సర్వే ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పటిష్టంగా నిర్వహించాలని సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి, జాయింట్ కల్లెక్టర్లకు సూచించారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి గురువారం జిల్లాల్లో చేపడుతున్న రీసర్వే ప్రక్రియ పురోగతి, పైలెట్ గ్రామ నోటిఫికేషన్ తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో చేపడుతున్న రీసర్వే ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పటిష్టంగా నిర్వహించాలని, అలాగే నిర్దేశించిన సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్లకు సూచించారు. ఒంగోలు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ బాష తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి ఛైర్మన్ సీతారామయ్యకు సత్కారం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపిసివోబి 62వ ఆవిర్భావ వేడుకలు విజయవాడలోని మాచినేని బసవపున్నయ్య కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ అప్‌టైనల్ చీఫ్ సెక్రటరీ వి.రాజశేఖర్, ఆర్‌సిఎస్ కమిషనర్ ఏ.బాబు, నాబార్డు సిజిఎం గోపాల్, ఏపిసివోబి పర్సనల్ ఇన్‌ఛార్జి గ్రంధి వీరాంజనేయులుతో పాటు 13 జిల్లాలకు చెందిన డిసిసిబి పర్సన్ ఇన్‌ఛార్జి, ఛైర్మన్లు హాజరయ్యారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన డిసిసిబిలను అవార్డులతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో సౌత్ జోన్‌కు సంబంధించి 2025 నాటికి ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు రూ.3434 కోట్ల వ్యాపారం చేయగా, అందులో



డిపాజిట్లు రూ.866 కోట్లు, రుణాలు రూ.2568 కోట్లతో ప్రథమస్థానంలో నిలిచినందుకు జిల్లా డిసిసిబి ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్యకు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వై.ప్రకాష్‌లను వార్డులతో సత్కరించి, రూ.1.50 లక్షల ఇన్‌సెంటివ్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ జిల్లాలో సహకార బ్యాంకు సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలియజేశారు.

# మెరుగైన ఆరోగ్యసేవలకు వైద్యులను ఏర్పాటు చేయాలి: కలెక్టర్



నగరం, మేజర్‌న్యూస్: మండలంలో విస్తరిస్తున్న విష జ్వరాల నేపథ్యంలో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకటమురళి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. వైద్యశాలలో చికిత్సపొందు తున్న ఆడ, మగ వార్డుల్లోని రోగులను ఆయన పరామర్శించారు. జ్వరపీడితులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అవసరమైన వైద్యులను ఏర్పాటు చేయాలని సూచించారు. రోగులకు వైద్య సేవలందించే విషయంలో నిర్లక్ష్య వైఖరి తగదన్నారు. వైద్యశాఖాధికారులు ఎప్పటికప్పుడు రోగుల పరిస్థితిపై పూర్తి నివేదిక అందించాలన్నారు. చినమట్లపూడిలో ఫీవర్ సర్వే నిర్వహిస్తూనే ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసికోవాలని ఆదేశించారు. రోగులు ఆర్ఎంపీల వద్దకు వెళ్ళకుండా ప్రభుత్వ వైద్యులు తగిన చర్యలు తీసికోవాలని ఆదేశించారు. అనంతరం మండలంలోని ధూళి పూడి, చినమట్లపూడి, నగరం ఆరోగ్య కేంద్రాల్లో అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టరు వెంకటమురళి సమీక్ష చేశారు. కలెక్టర్ వెంకటమురళి వెంట డిఎంహెచ్ఓ విజయమ్మ, డిడిఓ పద్మ, తహశీల్దారు నాంచారయ్య, ఎంపీడీఓ శ్రీనివాసరావు, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం. రత్నకుమారి, చినమట్లపూడి వైద్యాధికారి పుష్పేంద్రకుమార్, ధూళిపూడి వైద్యాధి కారి రెబ్బా జాన్ ప్రసాద్, ఇతర వైద్యులు, పంచాయితీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉమాభారతిని ఆశీర్వదించిన గాదె మధుసూధనరెడ్డి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అల్లూరు రెడ్ల పాలెం గ్రామ వాసి అక్కల వెంకట కృష్ణారెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమానికి వెళ్లి నవ వధువు ఉమా భారతి కి వైఎస్ఆర్ సిపి పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట గోవతోటి విజయ్,కుంచల వీర రాఘవరెడ్డి, దేగల రవి రెడ్డి,నర్రా శ్రీనివాసరావు,దోమ శ్రీనివాసు రెడ్డి,పులుగు గోపి రెడ్డి, నాగరాజు రెడ్డి ముచ్చు వెంకటరామిరెడ్డి ఉన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల పాలన స్వర్ణయుగం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: శ్రీకృష్ణదేవరాయల పాలన స్వర్ణ యుగం లాంటిది, వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన ఎమర్జెన్సీని తలపించిందని,ఐనా రాయల మీద ప్రభుత్వాలకు చిన్న చూపు ఎందుకు ఉన్నది తెలియ రావటం లేదని వేల్పూరి శ్రీనివాసరావు సిఎం చంద్ర బాబు నాయుడు కు బహిరంగ లేఖ వ్రాశాడు. గురువారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్య అధినేత శ్రీ కృష్ణ దేవరాయల పాలనలో ప్రజలు అందరూ సుఖసంతోషాలు, శాంతిభద్రతలు పూర్తిగా అదుపులో ఉండి,రత్నాల ను రాసులు గా పోసి అమ్మే వారన్నారు.రాయల పాలన దేశానికే ఆదర్శంగా ఉండేదని.దేశ భాష లందు,తెలుగు లెస్స అన్న గొప్ప రాజు శ్రీకృష్ణ దేవరాయలు.కానీ ప్రభుత్వం రాయల పేరు జిల్లాకు పెట్ట లేదు,కనీసం జయంతి,వర్ధంతి కూడా అధికారికంగా నిర్వహించకుండా అవమానం చేస్తున్నారు. వైయస్ రాజశేఖర రెడ్డి హయాంలో నేరాలు, భూ కబ్జాలు,హత్యలు,అవినీతికి అంతు లేదన్నారు.రాష్ట్రంలోని అన్ని వ్యవస్థల ను సర్వనాశనం చేయడమే కాకుండా,ఐఏఎస్ అధికారుల ను జైలుకు పంపిన చరిత్ర.వైయస్సార్ పాలన మొత్తం అరాచకం, ఎమర్జెన్సీ పాలన చేసిన విషయం వాస్తవం.కానీ వైయస్సార్ పేరును జిల్లాకు,అనేక ప్రభుత్వ పథకాలుకు పెట్టి రాష్ట్ర ప్రజలు ను అవమానానికి గురి చేశారని,సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వ్రాసిన లేఖలో వివరించారు.స్వాతంత్ర్య సమర యోధులు,త్యాగ పురుషులు,రాయల వారి పేర్లను నామకరణం చేయకుండా వివక్ష చూపడం సరికాదని కాపు ఉద్యమనేత వేల్పూరి శ్రీనివాసరావు లేఖలో పేర్కొన్నారు.వెంటనే వీరి పేర్లు పెట్టాలని డిమాండ్ చేశారు.



## మండలంలో తల్లిపాల వారోత్సవాలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గురువారం మండలంలోని ఆనికాళ్ళపల్లె అంగన్వాడీ కేంద్రం, అదేవిధంగా మండల కేంద్రమైన సిఎస్‌పురం పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరవైజర్ దేవకృపావరం మాట్లాడుతూ పుట్టినబిడ్డకు తల్లిమురిపాలు అందించడం వలన మంచి ఆరోగ్యవంతంగా ఉండి శక్తివంతంగా ఉంటున్నట్లు తల్లులు తప్పనిసరిగా పిల్లలకు మురిపాలు ఇవ్వాలని అదేవిధంగా మంచిపోషక పదార్థాలు కలిగిన కూరగాయలు గుడ్లు చిరుధాన్యాలు ఆకుకూరలు తీసుకోవడం వలన ముర్రుపాలు శక్తివంతంగా ఉండి పిల్లలకు పోషకశక్తిని ఇస్తున్నట్లు తల్లులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భవతులు, స్థానికులు ఉన్నారు.

## జీవనధులను కాపాడుకోవాలి: విద్వాన్ జ్యోతి చంద్రమౌళి




అద్దంకి, మేజర్‌న్యూస్: గుండ్లకమ్మ లాంటి జీవనధులను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిదీ... అని విద్వాన్ జ్యోతి చంద్రమౌళి అన్నారు.జీవనది గుండ్లకమ్మ పరిరక్షణ మీద రోటరీ క్లబ్ సింగం కొండ అద్దంకి మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో... పర్యావరణ ప్రేమికులు మన్నం త్రిమూర్తులు సౌజన్యంతో జీవనది గుండ్లకమ్మ పరిరక్షణ మీద నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ సింగరకొండ ఆవరణలో బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ముఖ్య అతిథిగా బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నెల్లూరి ప్రసన్నకుమారి హాజరై స్టూడెంట్స్ విభాగంలోనూ పౌరుల విభాగంలోనూ ఏడుగురి విజేతలకు బహుమతులు అందజేయడం జరిగినది. ఆమె మాట్లాడుతూ.. మానవుని తప్పిదాలతో రోజురోజుకీ పర్యావరణ పరిరక్షణ ప్రమాదంలో పడుతున్నదని, అతివృష్టి అనావృష్టిలను నిరోధించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు జీవనదులను పరిరక్షించుకోవాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో.. పర్యావరణ ప్రేమి కులు... . పొల్యూషన్ కంట్రోల్ అండ్ రివర్ కన్సర్వేషన్ యాజిటేషన్ కమిటీ. కన్వీనర్.. మన్నం త్రిమూర్తులు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బాచిన పూర్ణచంద్రరావు, సెక్రటరీ అలహరి హరిబాబు, డాక్టర్ యూ దేవపాలన, పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ లాజరస్ బాబు, హెచ్ ఓ డీ జి.రాజ కుమార్, విజయవర్ధన్, కావూరి రవిచంద్, కాకర్ల వెంకటేశ్వర్లు, మల్లాది శ్రీనివాసరావు, అంజద్ భాషా, పవన్ పాల్గొన్నారు.

# ఇసుకపల్లి చేనేత సొసైటీలో ఘనంగా చేనేత దినోత్సవం




రేపల్లె, మేజర్‌న్యూస్: విదేశీ వస్తువులు బహిష్కరణ చేసి స్వదేశీ వస్తువులు వాడాలని నినాదం చేశారని చేనేత సొసైటీ మేనేజర్ శోభన్ బాబు గుర్తు చేశారు. గురువారం రేపల్లె మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇసుకపల్లి చేనేత సహకార సంఘం నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సొసైటీ మేనేజర్ శోభన్ బాబు మాట్లాడుతూ గాంధీ జీ సైతం రాట్నంపై నూలు వడికేందుకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారని, అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేత రంగానికి ప్రత్యేకంగా ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను ధరించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 200 యూనిట్ల వరకు చేనేత కార్మికులకు ఉచిత కరెంట్,త్రిఫ్ట రుణాలు మంజూరు చేస్తూ ఆప్కో ద్వారా విక్రయాలు మరలా పునరు ద్ధరించేందుకు చర్యలు చేపట్టడంతో పాటు, నూలుపై సబ్సిడీ ఇస్తూ చేనేత వస్త్రాల విక్రయాలపై ఐదు శాతం జిఎస్టి మినహాయింపు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి సిహెచ్ ప్రశాంత్, మాజీ చైర్మన్ కేవీ నాంచారయ్య మాజీ డైరెక్టర్లు, 17 వార్డ్ కౌన్సిలర్ ఆకురాతి మంగమ్మ, పాలకేంద్రం సెక్రటరీ అడిగోపుల వీరశంకర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## రైతులకు సమృద్ధిగా ఎరువులు: వ్యవసాయ అధికారి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలో రైతులకు ఎరువుల కొరత లేదని వ్యాపారస్తులు కృత్రిమంగా ఎరువులు కొరత సృష్టించిన లేక ఎంఆర్పి ధర దాటి అధిక ధరలకు ఎరువులు అమ్మిన ఎడల 1985 ఎఫ్ సి ఓ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ విజయరజు హెచ్చరించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ రైతులు ఎరువులు కొనేటప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలన్నారు. మండలంలో సాగు చేసే 5045 హెక్టార్లకు సరిపడా డి ఎ పి యూరియా ఎరువుల్ని విడతల వారీగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కూచినపూడిలోని అన్ని ఎరువుల గోదాములు సందర్శించి పరిశీలించి ఎరువులు కొరత లేదని కోఆపరేటివ్ సొసైటీలకు ఎరువుల స్టాక్ వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఏవో తెలియజేశారు. ఆయన వెంట వీఎఎ ప్రియాంక, సుధారాణి, విహెచ్ఎ అశోక్ తదితరులు ఉన్నారు.



## దోమల నివారణకు గంబూషియా చేపలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామ పంచాయతీలో వర్షపు నీరు ఎక్కువ నిలువలు ఉండే చెరువులు,నీటి కుంటలు,దోమలు ఎక్కువగా నిలువ ఉండే ప్రాంతాల్లో దోమల నివారణ నిమిత్తమై గురువారం భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్మయిచెన్నయ్య గంభుష్ చేపలను నీటిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విలేకరులతో మాట్లాడుతూ దీని ద్వారా గంబుష్ చేపలు దోమల యొక్క గుడ్డులను తినడం వల్ల దోమలను నివారించవచ్చునన్నారు.దోమ కాటు ద్వారా వచ్చే విష జ్వరాలను డెంగ్యూ జ్వరాలను నిర్మూలన చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నర్సు తలకోల కుమారి,హెల్త్ అసిస్టెంట్ తా జుద్దీన్ మరియు ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందితో ఎక్కడైతే విష జ్వరాలు డెంగ్యూ జ్వరాలు వచ్చే ఏరియాలలో తక్షణమే ఆ ప్రాంతంలో శుభ్రం చేసి బ్లీచింగ్ జల్లించడం జరుగుచున్నదని సర్పంచ్ పేర్కొన్నారు.ప్రస్తుతం వాతావరణం మార్పులు వలన దోమకాటు వల్ల ప్రజలకు విషజ్వరాలు వస్తున్నాయని, ప్రజలందరూ పరిస రాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల ని,ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ రవికిరణ్మయి సూచించారు.




## తల్లిపాలు బిడ్డలకు రక్షణ కవచం: సిడిపిఓ లక్ష్మీదేవి

కొల్లూరు, మేజర్‌న్యూస్: తల్లిపాలే బిడ్డకు రక్షణ కవచంగా ఉపయోగపడతాయని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని ఏ లక్ష్మీదేవి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సూపర్వైజర్లు రజని , ఫజరున్నిసా ఆధ్వర్యంలో జరిగిన ముగింపు సమావేశానికి సిడిపిఓ లక్ష్మీదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో లక్ష్మీదేవి మాట్లాడు తూ నవ మాసాలు మోసి బిడ్డను పెంచడంలో తల్లి పాత్ర కీలకంగా ఉంటుం దన్నారు. శిశువు పుట్టగానే తల్లిపాలు అందించడం వల్ల పోషకాహారం తో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డకు తొలి రుచిని పరిచయం చేసేది తల్లిపాలేనని అన్నారు. తల్లిపాలు పిల్లలకు తొలి వ్యాక్సిన్ గా పనిచే స్తుందన్నారు. కార్యక్రమంలో గర్భిణీలకు సమంత కార్యక్రమాలను, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలను సిడిపిఓ లక్ష్మీదేవి, ఎంపీడీవో నరసిం హారావు, వైద్యాధికారి సంధ్య చేతుల మీదగా నిర్వహించి ఆశీర్వాదములను అందజే శారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు, వైద్యాధికారి సంధ్య, సిహెచ్ విజయలక్ష్మి, సూపర్వైజర్ రజని,ఫజరున్నిసా అంగన్వాడి కార్యకర్తలు ఆదిలక్ష్మి ,నీరజ ,పద్మ కాశీ విశాలాక్షి, సౌమ్యగలక్ష్మీ, విజయలక్ష్మి, కొల్లూరు, అనంత వరం, దోనేపూడి సెక్టార్ల అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ దగ్గుబాటి వ్యాఖ్యలను ఖండించిన పలువురు నాయకులు



చీరాల, మేజర్‌న్యూస్: సోషల్ మీడియా వేదికగా పర్చూరు మాజీ ఎంపీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు కారంచేడు బాధితుల పట్ల చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. చీరాల మండలం విజయనగర కాలనీ పంచాయతీలో మృతవీరుల రుధిరక్షేత్రం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో కారంచేడు పోరాట ఉద్యమ నాయకులు దుడ్డు భాస్కరరావు మాట్లాడుతూ యావత్తు భారతదేశ చరిత్రలోనే భయానక ఘటనగా ఆనాడు కారంచేడు దారుణ మరణకాండ ఘటన జరిగితే దానిని దగ్గుబాటి వెంకటేశ్వరరావు సమాజంలో గౌరవమైన వ్యక్తిగా ఉండి, కారంచేడు నరమేధాన్ని వక్రీకరించడం చాలా దారుణమైన విషయమన్నారు. వెంకటేశ్వరరావు తండ్రిగారైన చెంచురామయ్య ప్రోద్బలంతోనే ఆనాడు ఓ సామాజిక వర్గానికి చెందిన వారు క్రూరంగా దాడికి తెగబడి మారణాయుధాలతో పల్లె మీదకి మూకుమ్మడిగా దాడి చేసి 6 గురుని హతమార్చడం జరిగిందని, ఆ తర్వాత ప్రధాన సాక్షిని కూడా పథకం ప్రకారం కిరాయి రౌడీలచే చంపించ బద్దార్నారు.ఆనాటి ముఖ్యమంత్రి వియ్యంకుడిగా గ్రామంలో పలుకుబడి కలిగిన రాజకీయ నాయకుడిగా చలామణి అవుతున్న చెంచురామయ్య ఇంటి వద్దనే గొడవకు పథకం పన్నడం నిజం కదా అని ప్రశ్నించారు. భవిష్యత్ తరాల వారికి కారంచేడు గొడవకు తన తండ్రికి సంబంధం లేదనే విషయాన్ని ఇప్పటి నుంచే వక్రీకరించి చెప్పే ప్రయత్నం వెంకటేశ్వరరావు చేస్తున్నట్లుగా ఉందన్నారు. కారంచేడు ఘటనపై ఇటువంటి ప్రచారం లేవనెత్తితే మరొక దళిత ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకులు, గ్రామ పెద్దలు సిద్రా భగత్ సింగ్, తేళ్ల సుబ్బారావు, గొర్రెపాటి రవికుమార్, బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య, దుడ్డు ఏసుపాదం, తేళ్ల ప్రసాద్, తేళ్ల ఏసు, దుడ్డు వందనం, తేళ్ల బోయేజ్, గొర్రెపాటి వందనం, తేళ్ల రాంబాబు, దేగల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ బహుకరణ

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కాకుటూరివారిపాలెం మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అమిశగడ్డ హైమావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మహేష్, కుమార్తె వైష్ణవి వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అలాగే పాఠశాలకు నాలుగు ఎస్ టైపు కుర్చీలు బహుకరించారు. వాటర్ బాటిల్స్, కుర్చీల విలువ పదిహేను వేల రూపాయలు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి మహతిబాలాజీ పాల్గొని మాట్లాడుతూ వయసులో చిన్నవారయినప్పటికి పెద్ద మనసుతో పదిహేనువేల విలువైన సామాగ్రిని పాఠశాలకు అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చిన్నమ్మాయి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

పామూరు, మేజర్‌న్యూస్: సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలంటూ గురువారం పామూరులో ప్రజా నాట్య కళాకారులతో ప్రచార జాత నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య కళామండలి ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, రాష్ట్ర కార్యనిర్వాహకులు ఆర్.రామకృష్ణ, ఎస్.గురప్పా, ఏ.శంకరయ్యల ఆధ్వర్యంలో సాగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, పోతల ప్రభాకర్, ఆకుల మోహన్ రావు, వజ్రాల సుబ్బారావు పాల్గొన్నారు. జాతలో జె.నాగరాజు, అనంతలక్ష్మి, దప్పు బద్రి, దప్పు శ్రీనివాసులు, దప్పుల సులోచన తదితరులు ఆటపాటలతో గ్రామ ప్రజలను మహాసభలకు ఆహ్వానించారు. కళాకారుల డప్పుల ఘింకారంతో పల్లె వీధులు మారుమోగాయి. ఈ కార్యక్రమం గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ ఒంగోలులో జరగనున్న 28వ రాష్ట్ర మహాసభలో పారిశ్రామిక అభివృద్ధి,దళిత, మైనార్టీల సమస్యలపై భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించబోతున్నాం. పార్టీని పటిష్ఠంగా నిర్మించేందుకు కీలకమైన వేదిక అని పేర్కొన్నారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కళాకారులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## రైతుల పంటలకు ఈ-క్రాప్ చేయించుకోవాలి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: రైతుల పండిస్తున్న పంటలకు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని వ్యవసాయ సంచాలకులు షేక్ జైలులాబ్దిన్ అన్నారు. నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు మేలు రకమైన వంగడాలను అందజేయాలని కోరారు. గురువారం మండలంలోని మరపగుంట్ల గ్రామంలో రైతులకు యాజమాన్య పద్ధతులపై రైతు సేవ కేంద్రం వద్ద శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండిస్తున్న ప్రతి పంటకు ఈ క్రాఫ్ నమోదు చేసుకోవాలని అలాగే పంట బీమా నమోదు చేసుకోవాలని ఈ నెల 14 వరకు పొలంగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తమ్మినేని శిల్పా, టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ ఒంగోలు శ్రీనివాసులు, ఏపీఎంఐపీ అధికారి ముత్తిరెడ్డి రామిరెడ్డి, మాజీ ఎయంసి డైరెక్టర్ రావూరి వెంకట రెడ్డి, వార్డ్ సభ్యులు మితికెల బాలయ్య, వ్యవసాయ సిబ్బంది శీరీషా, అక్రమ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 880 కిలోల సింగిల్ యూస్ ప్లాస్టిక్ స్వాధీనం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: స్థానిక పురపాలక సంఘ పరిధిలోని సూర్యలంక రోడ్డు స్టేట్ బ్యాంకు ఎదురు రోడ్డు నందు గల గాయత్రి డ్రై ఫ్రూట్స్ దుకాణ గోడౌన్ లో గురువారం మధ్యాహ్నం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి ఆదేశాలను అనుసరించి ప్రజారోగ్య విభాగ అధికారులు, వారి సిబ్బంది సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిల్వలు ఉన్నాయన్న పక్కా సమాచారంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సుమారు 880 కిలోల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ఫ్యాన్సీ దుకాణాల యజమానులు,రెస్టారెంట్స్, హోటల్స్ యజమానులు, కిరాణా దుకాణాలు పలు వ్యాపార సముదాయాల యజమానులు ఈ సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మకాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధం విధించాయని వాటి వల్ల ప్రజా జీవన విధానానికి భారీ ముప్పు వాటిల్లుతుందని టీవీ, సామాజిక మాధ్యమాల ద్వారా బహిరంగ సభల అవగాహన కార్యక్రమాల ద్వారా రోజువారి దినపత్రికల ద్వారా పురపాలక సంఘం వారి హెచ్చరికల ద్వారా తెలియజేస్తున్నప్పటికీ సదరుపై తెలిపిన వివిధ వ్యాపార రకాల యజమానులందరును ఈ సింగిల్ యూస్ ప్లాస్టిక్ అమ్మకాలను నిర్వహించడం సమంజసం కాదని కమిషనర్ హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను మీరి వ్యాపారస్తులు పలుమార్లు అమ్మకాల నిర్వహించడం నేరంగా భావించి మరో మారు అమ్మకాలను నిర్వహించిన యెడల సదరు దుకాణాలను సీజ్ చేసి మునిసిపల్ చట్టాలను అనుసరించి తగు చర్యలు తీసుకొనడమే కాకుండా క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని మరొక్కసారి హెచ్చరించారు. ఈ తనిఖీల నందు శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సి.హెచ్.కరుణ, పురపాలక సంఘ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జూదమాడుతున్న వ్యక్తులపై పోలీసులు దాడి

**- రూ.1,02,150లు నగదు స్వాధీనం**

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని కొత్త ముడివేముల గ్రామ సరిహద్దుల్లో జూదమాడుతున్న ఐదుగురు వ్యక్తులపై త్రిపురాంతకం ఎస్సై తన పోలీసు సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులు జూదమాడుతుండగా వారి వద్ద నుండి రూ.1,02,150లు నగదు స్వాధీనంతో పాటు ఐదు మోటార్ సైకిల్ 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శివ బసవరాజ్ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## బాలికలు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని దర్శి సిఐ వై.రామారావు విద్యార్థులను కోరారు. స్థానిక మోడల్ స్కూల్ నందు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ సిఐ రామారావు అవగాహన కల్పించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాను సారం దర్శి సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.రామారావు, ముండ్లమూరు ఎస్సై కె.కమలాకర్, ముండ్లమూరు సిబ్బందితో కలిసి ముండ్లమూరు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు అవేర్నెస్ ప్రోగ్రామ్స్ సంబంధించి విద్యార్థులతో కలిసి మీటింగ్ నిర్వహించి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ డ్రగ్స్ గురించి సైబర్ నేరాల గురించి రోడ్డు యాక్సిడెంట్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## తెగుళ్ల నియంత్రణకు రైతులు అప్రమత్తంగా ఉండాలి

పామూరు, మేజర్‌న్యూస్: బత్తాయి తోటల్లో తెగుళ్ళ, వేరుకుళ్ల సమస్యలు ఎక్కువవుతున్నాయని రైతులు ముందే జాగ్రత్తలు తీసుకుంటే తోటలను కాపాడుకోవచ్చు అని ఉద్యాన శాఖాధికారి కుసుమ పేర్కొన్నారు. గురువారం మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో బత్తాయి తోటలు సాగుచేసిన తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండుకొమ్మలు తొలగించి ఆకులపై సూక్ష్మ పోషకాలు పిచికారి చేయాలన్నారు. చెట్ల కాళ్ల వద్ద నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. వేరుకుళ్ల నివారణకు సేంద్రియ ద్రావణాలను వినియోగించాలి. ప్రతి 15–20 రోజులకు మైక్రోన్యూట్రియంట్లు స్ప్రే చేయాలి అని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మనీషా, పలువురు రైతులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పి.శివరామకృష్ణ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ఇన్ చార్జ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా పి.శివరామకృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో శివరామకృష్ణ వెల్లటూరు వీఆర్వోగా భట్టిప్రోలు–1నుంచి బదిలీ అయ్యారు.గతంలో కూడా కొన్ని సంవత్సరాలు భట్టిప్రోలు మండల ఇన్చార్జి ఆర్ఐ గా పని చేశారు.గత సంవత్సరం కృష్ణానది పరివాహ క లంక గ్రామాలకు వరద వచ్చిన సమయంలో రేయింబ వళ్లు కృషిచేసి ప్రజల మరియు అధికారుల మన్నన లను చూరగొన్నారు. అంతకు పూర్వం గొరిగపూడి విఆర్ఓ గా కూడా పని చేశారు.మండల ఇన్చార్జి ఆర్ ఐ గా బాధ్యతలు చేపట్టిన శివ రామకృష్ణను వీఆర్వోలు పుల్లయ్య, జక్రయ్య, బేగ్,తదితర వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

# ఎస్పీకి రాఖీ కట్టిన విద్యార్థినులు





సూర్య ప్రతినిధి బాపట్ల

ఆడపిల్లలు, మహిళల రక్షణ పోలీస్ బాధ్యతని, వారిని కంటికిరెప్ప లాగా పోలీస్ శాఖ కాపాడుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి బాపట్ల పట్టణంలోని భాష్యం పాఠశాల విద్యార్థులు విచ్చేసి, జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి రాఖీలు కట్టారు. విద్యార్థినులు రాఖీలు కట్టడం పట్ల జిల్లా ఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు. వారికి ముందస్తుగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల పరిస్థితి, ఏవైనా సమస్యలున్నాయా ఎవరైనా ఆకతాయిలు వేధిస్తున్నారా అని తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. రక్షణగా, అండగా నిలిచే సోదరుడికి రాఖీ కట్టి, క్షేమంగా, సుఖసంతోషాలతో ఉండాలని సోదరీమణులు కోరుకుంటారని వివరించారు. రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని భాష్యం పాఠశాల విద్యార్థులు రాఖీ కట్టేందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పోలీసులకు రాఖీలు కట్టడం కేవలం సంప్రదాయానికి మాత్రమే కాకుండా, పోలీస్ శాఖపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. మహిళలు, విద్యార్థినులకు రక్షణ కల్పించడం పోలీస్ బాధ్యతని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నాగంబొట్లపాలెంలో పోలేరమ్మ కొలుపులు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగంబొట్లపాలెం గ్రామంలో గురువారం గ్రామ దేవత అమ్మవారి కొలుపులు ఈనెల మూడో తేదీ ఆదివారం నుండి ప్రారంభమయ్యాయి. గురువారం గ్రామ దేవతనను ప్రత్యేకంగా అలంకరణ చేసి వేద పండితులు పూజా కార్యక్రమం నిర్వహించారు. మహిళా భక్తులు తెల్లవారుజామున పొంగళ్ళు చేసి పొంగళ్లతో గ్రామ దేవత అమ్మవారి గ్రామోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం నరసింహ స్వామి దేవాలయం వద్దకు గ్రామ దేవతను తీసుకుపోయి పూజా కార్యక్రమం నిర్వహించి ప్రతిష్టించడం జరిగింది. గ్రామ ఉత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## చెత్తసంపద కేంద్రాన్ని పరిశీలించిన డీఎల్‌డీఓ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు పంచాయతీలో నిర్మించిన చెత్తసంపద కేంద్రాన్ని గురువారం మండల ప్రత్యేకాధికారి, డియల్ డిఓ కె.శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ నాణ్యతను అదేవిధంగా ఉపయోగిస్తున్న విధానం గురించి మండల పరిషత్ డిప్యూటీ అధికారి యం.వి.రమణయ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు సేకరిస్తున్న వ్యర్ధపదార్థాలను విధిగా చెత్తసంపద కేంద్రాల్లో తడి, పొడి విభాగాల్లో వేయాలని అదేవిధంగా గ్రామాల్లో స్వచ్ఛభారత్ స్వర్ణాంధ్ర సాధనకు ప్రతిఒక్కరు బాధ్యతగా పనిచేసి రాష్ట్రప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధికమించడానికి కృషిచేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ శ్రీనివాసరెడ్డి, ఇఓపిఆర్డీ రమణయ్య, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## 14వ రోజు కామాక్షమ్మ శ్రావణమాస పూజలు




భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లో శ్రావణమాసం 14వ రోజు గురువారం చౌట చంద్రశేఖర్-ప్రసన్న దంపతుల గృహంలో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన పాదారవింద శతకము మరియు సత్సంగము నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ కంచిలో ఉన్న శివలింగం అమ్మవారు కౌగిలించుకున్నట్టు గా కనబడుతుంది. అక్కడ దర్శనం అలా ఉంటుంది. ఏకాంబరేశ్వర ఆలయంలో వేదము చెట్టుగా వచ్చింది నాలుగు కొమ్మలు నాలుగు రకాలుగా మామిడి పండ్లు నాలుగు రుచులు కలిగి ఉంటుందన్నారు. స్త్రీలు మరియు పురుషులు ఆ పండ్లు తింటే పిల్లలు కలుగుతారని,ఆ చెట్టు కింద అమ్మ తపస్సు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప, గృహలక్ష్మి,దర్శి శశికళ బూరెల హేమ పద్మ, జీతూనుగుంట్ల సునీత, సుజాత,షణ్ముఖి, కృష్ణకుమారి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న సచివాలయ సిబ్బందికి సన్మానం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు గ్రామ సచివాలయంలో గత ఐదు సంవత్సరాలు పనిచేసిన పంచాయతీ సెక్రెటరీ, సచివాలయం సిబ్బంది. అందరూ బదిలీపై వెళ్లిన సందర్భంగా గ్రామ సచివాలయంలో అందరినీ సర్పంచ్ మంద శాంసన్, ఉప సర్పంచ్ పులి ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ కొప్పుల బాలకోటయ్య, టిడిపి నాయకులు రమణారెడ్డి, సుబ్బారెడ్డి, బొద్దికూరపాడు సెక్రటరీ రామాంజనేయులు, బదిలీపై వెళ్లిన సెక్రెటరీ, షేక్ షహనాజ్ బేగం, మాధవరం సెక్రటరీ అల్లం వెంకటేశ్వర్లు, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాధవ స్వామి గుడి మాజీ చైర్మన్ పులి అంజిరెడ్డి, రిటైర్డ్ టీచర్ ఎస్ అంజిరెడ్డి, సంఘం యోగి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయానికి విరాళాలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు రంగారాయుడు చెరువు దగ్గర పునర్నిర్మాణంలో ఉన్న భువనేశ్వరి సహిత పశుపతేశ్వర శివాలయానికి శేషయ్య విరాళాలు అందజేశారు. గురువారం ఉదయం బ్రాహ్మణ సేవా సమితి శుభప్రద కమ్యూనిటీ హాల్లో సమితి కోశాధికారి పింగళి పూర్ణచంద్రరావు బ్రాహ్మణ సేవా సమితి ఉపాధ్యక్షులు మహంకాళి శేషయ్య లక్ష 116 రూపాయలు వారికి అందజేశారు. ఈ సందర్భంగా విరాళం ఇచ్చిన శేషయ్యను సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం శేషయ్య మాట్లాడుతూ ఒంగోలు పట్టణం నడిబొడ్డులో ఉన్న మహిమానితమైన శివాలయం భువనేశ్వరి సహిత పశుపతేశ్వర స్వామి ఆలయానికి దాతలు ముందుకొచ్చి వారి శక్తి కొలది విరాళాలు ఇచ్చి శివాలయం నిర్మాణానికి వారి వంతు సహకారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో అగస్త్యరాజు శివ, సమితి సహాయక కార్యదర్శి సముద్రాల భీమ శంకర్ శాస్త్రి, మేనేజర్ పరమాత్ముని నాగేశ్వర రావు, అకౌంటెంట్ పిన్నం రాజు నరసింహా రావు, వాచ్మెన్ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.




## రైతు సేవా కేంద్రాలలో యూరియా సరఫరా

తాళ్లూరు, మేజర్‌న్యూస్: వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో ఎరువుల కొరకు రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని తగినంత ఎరువులు ప్రభుత్వం అందుబాటులోకి తెస్తుంది. ప్రతి ఒక్క రైతు ఎరువులు అందడం లేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం ఎరువులు సమృద్ధిగా సరఫరా చేస్తుంది. రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులో ఎరువులు ఉన్నాయని వ్యవసాయ అధికారి బి.ప్రసాద్ రావు తెలిపారు. మండలంలోని రైతు సేవా కేంద్రాలకు 132 మెట్రిక్ టన్నుల యూరియా కావాలని మొదటి విడతగా ఇండెంట్ పెట్టడం జరిగింది. అలాగే రైతులు ఒకటి లేక రెండు బస్తాలు మాత్రమే వాడి సేంద్రియ ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు వేసుకోవాలని రైతులకు తెలిపారు.

## రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం రైతన్నలకు గ్రహణం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: రెవెన్యూ అధికారుల తప్పిదారులు నిర్లక్ష్యాలు వల్ల అన్నదాత సుఖీభవ పథకం రైతన్నలకు అందని ద్రాక్ష వలే మారింది వివరాల్లోకి వెళితే మండలంలో అన్నదాత సుఖీభవ పథకంకు దాదాపు 4212 మంది అర్హులను గుర్తించారు. వీరందరి ఖాతాలో 7000 రూపాయలు జమ అయినట్లు సమాచారం. వీరు కాక మరో 1596 మంది రైతులకు రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వల్ల వెబ్ ల్యాండ్‌లో తప్పులు దొరడం దొర్లడం అదే జాబితాను సీఎంఓ కార్యాలయానికి పంపడం చక చక జరిగిపోయాయి. 14 మంది గ్రామ రెవెన్యూ అధికారులు పది మంది గ్రామ వ్యవసాయ సహాయకులు వీరందరూ కలిసి వెబ్లాంలో వెబ్ ల్యాండ్‌లో ఆన్లైన్ ఓపెన్ చేసినప్పుడు ఆధార్ కార్డు ఒకటి పేరు మరొకరిది పెట్టడం వల్ల రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అందలేకపోయింది. ఒకవైపు వ్యవసాయ రెవెన్యూ శాఖల అధికారులు గత రెండు మూడు నెలల నుండి ఇదే ప్రక్రియ చేసిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచం దంగా ఉంది. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం రెండవ విడత అన్నదాత సుఖీభవ పథకానికి ఇచ్చేలోపు ఈ తప్పులు సరి చేస్తారా లేక రైతుల నోట్లో మట్టి పడతారా అధికారులే తేల్చాలి అని రైతులు వాపోతున్నారు.



## 'సుపరిపాలనలో తొలి అడుగు'

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఉలవపాడు, వరదాయమ్మ నగర్‌లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కాలనీలోని ప్రతి ఇంటికి తిరిగి తొలి ఏడాదిలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరుతోటి గిరిబాబు, బూత్ కన్వీనర్, మండల తెలుగు యువత అధ్యక్షుడు తొట్టెంపూడి మాల్యాద్రి, ఎంపీటీసీ దార్ల యల్లమందమ్మ, నాయకులు దార్ల కోటేశ్వరరావు అంచుపోగు వాసు, పటాన్ సాహుల్, చింతల రవి, దామతోటి మధు, ప్రవీణ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దారవీడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం (జనరల్) నందు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూపర్వైజర్లు ఏ.అంజమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి తల్లి పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టించాలన్నారు. ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలను పట్టించాలన్నారు. ప్రతి తల్లి ఆకుకూరలు, గుడ్డు, పాలు వంటి పౌష్టికాహారాలు తీసుకొని తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండేటట్లు జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు దుర్గారాణి, సావిత్రి, వీరనారాయణమ్మ, నాగమ్మ, తల్లులు పాల్గొన్నారు.

## 22న తపాల బీమా పాలసీల ఏజెంట్ల ఎంపిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత ప్రభుత్వ తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించుచున్న తపాల జీవిత బీమా, గ్రామీణ తపాల జీవిత బీమా పాలసీలను సేకరించుటకు గాను ఏజంట్లను ఎంపిక చేయుటకు ఈనెల 22వ తేది ఉదయం 10గంటలకు ప్రకాశం పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ వారి కార్యాలయము, ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్య నగర్ 2వ లైన్, ఒంగోలు - 523001 వారి కార్యాలయమునందు వాక్ ఇన్ ఇంటర్వ్యూ కలదన్నారు. ఎంపిక కాబడిన ఏజంట్లకు, ఆకర్షణీయమైన కమీషను చెల్లించబడును. 10వ తరగతి పాస్ అయ్యి ఉండాలి, 18 సంవత్స రములు నిండి ఉండాలి, ప్రాంతీయముగా బాగుగా పరిచయము ఉండి ఇన్సూరెన్స్ గురించి తెలిసి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల అభ్య ర్థులు 22న జరుగు ఇంటర్వ్యూకు బయోడేటా, సంబంధిత ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియేట్ సర్టిఫికేట్, 2 పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు, పాన్ కార్డును తీసుకొని రావాల న్నారు. సెలెక్ట్ రూ.5 వేలు ఎన్ఎస్‌సి/ కెవిపి ఎకౌంట్ రూపంలో సెక్యూరిటీ డిపాసిట్ చేయవలెను. 08592-233534, 9666680423లను సంప్రది ంచాలన్నారు.





# హ్యాండ్లూమ్ విధి విధానాలపై విద్యార్థులకు అవగాహన

వేటపాలెం,మేజర్‌న్యూస్: 'అంతర్జాతీయ చేనేత దినోత్సవం' సందర్భంగా చేనేత వ్యవస్థ గురించి తెలుసుకొనుటకు విజయవాడ,'మేరీస్‌స్టెల్లా కాలేజ్" హిస్టరీ అండ్ టూరిజం స్టూడెంట్స్ ఉపాధ్యాయ బృందంతోపాటు సుమారు 50మంది చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలంలోని ఆమోదగిరి పట్నం పవనపుత్రహ్యాండ్లూమ్స్(వెంగళభరత్ బాబు) షాప్‌కు రావడం జరిగింది. చేనేత వ్యవస్థలోని యారన్, డయింగ్, ఆసు యంత్రాలు, పొడుగు నుంచి పాగడి తయారు చేయుట ,అచ్చు అతుకుట, అల్లుకట్టుట, మొదలగు అన్ని ఉప వృత్తులతో పాటు మగ్గం నేయుట గురించి తెలుసుకొని చీర తయారీ లో ఉన్న కష్టాలను విధానాలను తెలుసుకొనుట జరిగినది. రాబోవు తరం కూడా పవర్లూమ్ కాకుండా హ్యాండ్లూమ్ వైపు ఆకర్షితులవ్వడం హ్యాండ్లూమ్ గురించి తెలుసు కోవాలి అనుకొనటం మనం గర్వించదగిన విషయం అని భారత్ బాబు అన్నారు. వచ్చినటువంటి స్టూడెంట్స్ అడిగిన అన్ని విధానాల గురించి క్షుణంగా తెలియజేస్తూ, అదే విధంగా మన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య చొరవతో చేనేతకు కుప్పడం చీరకు జాతీయ గుర్తింపు రావడం చీరాల చేనేతకు కొత్త ఉత్సాహాన్ని నింపిందని తద్వారా చీరాల చేనేతకు మంచి ఆదరణ గుర్తింపు లభిస్తున్నాయని తెలియజేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వెంగళభరత్ బాబు, మాచర్ల సాంబశివరావు, పెరిసెట్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మన భవిష్యత్తు మన చేతిలోనే: సిఐ శేషగిరిరావు



మార్టూరు, మేజర్‌న్యూస్: మన భవిష్యత్ మన చేతిలోనే ఉందని మార్టూరు సిఐ మద్దినేని శేషగిరిరావు అన్నారు. గురువారం రాయల్ ప్రైవేట్ జూనియర్ కాలేజ్ నందు మార్టూరు సిఐ, ఈగల్ సెల్ బాపట్ల వారి ఆధ్వర్యంలో ఈగల్ ఐజిపి ఆకే రవికిష్ణ ఆదేశాల మేరకు విద్యార్థులకు డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల పాత్ర ఎంతో గణనీయమైందని యువతీ యువకులు విద్యార్థులు డ్రగ్స్ అనే విషపు ఊపిరిని తీసుకుంటూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ శరీరానికి హానికరం మాత్రమే కాదు కుటుంబ, సమాజాన్ని నష్టం కలిగిస్తుందని అన్నారు ఇవి ఒకసారి వాడటం మొదలుపెడితే మానడం కష్టం డ్రగ్స్ వాడకంతో వచ్చే సమస్యలలో ముఖ్యమైనవి గుండె సంబంధిత, మానసిక వ్యాధులపై ప్రభావితం చేస్తాయి. కుటుంబ సమస్యలు, నేరాల బాటలోకి వెళ్లే ప్రమాదం. దేశ అభివృద్ధిలో మన పాత్ర ఉండాలి అంటే మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా, మనసుకు నచ్చిన లక్ష్యాన్ని ముందు ఉంచుకొని కష్టపడాలని తెలిపారు. 1972 ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఉపాధి హామీ చట్టంలో ఫోటో విధానాన్ని రద్దు చేయాలి




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ చట్టంలో రెండు పూటల ఫోటో అప్లోడ్ విధానాన్ని రద్దు చెయాలిని ఉపాధిహామీ కూలీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు కొంతమంది సమావేశంగా ఏర్పడి కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేస్తున్న కూలీలు ఉదయం తొమ్మిది గంటలకు, సాయంత్రం నాలుగు గంటలకు రెండుసార్లు ఫోటో అప్లోడ్ చేయాలని నిబంధనను వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం ఎలాంటి నైపుణ్యం లేని పనులను ఉపాధి హామీ చట్టంలో కల్పించాల్సి ఉన్నప్పటికీ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయా లనే కుట్రలో భాగంగా ఈ విధానాన్ని తీసుకొచ్చిందని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిబంధన అమల్లోకి వస్తే ఉపాధి హామీ కూలీలు పనులకు దూరం కావలసిన పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు. ఇప్పటికే ఒకపక్క చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా ఆలస్యం చేస్తూ మరోవైపు ఇలాంటి నిబంధనలు అమలు చేయడం ఉపాధి హామీని పేదలకు దూరం చేయాలనే కుట్రలో భాగమే నని వారు విమర్శించారు.ఈ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉపాధి కూలీలు అందరూ ఏకమై ఈ ఫోటో అప్లోడ్ విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి అధికారులు తీసుకోవాలని కోరారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

### కరపత్రాలను పంపిణీ చేస్తున్న సిపిఐ నాయకులు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి జి.వి.గురునాధం కోరారు. ఈ సందర్భంగా తెల్లగట్ల,ముతుకుల. మానేపల్లి ఐటివరం. గ్రామాలలో రాష్ట్ర మహాసభ కరపత్రాలను గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ శత జయంతి సందర్భంగా జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఆగస్టు 20 వతేదీ నుండి 25వ తేదీవరకు జరిగే మహా సభలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. వెలుగొండ పులసుబ్బయ్య ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని పూర్తి చేయాలని కోరారు. ప్రాజెక్ట్ ద్వారా తీగలేరు కాలువకు నిధులు కేటాయించి పనులు చేపట్టాలని కోరారు. నిరంతరం ప్రజా ఉద్యమాల్లో పాల్గొని, బడుగు బలహీన వర్గాలు ప్రజా శ్రేయస్సు కోసం పోరాడే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఈ మహాసభల్లో కవులు,మేధావులు, విప్లవకారులు,జిల్లా,రాష్ట్ర,జాతీయ సిపిఐ ప్రతినిధులువివిధ రకాల కళారూపాలతో జరిగే మహా సభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య, సహాయ కార్యదర్శి గుంటూరు.శ్రీనివాసాచారి ముటుకుల శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వైటీ వేంకటేశ్వర్లు, మర్రివేముల శాఖ కార్యదర్శి కంచర్ల గురవయ్య గౌడ్, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పెట్లూరులో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెట్లూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం మండల వ్యవసాయ అధికారి యం. మాల్యాద్రి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులు పురుగు మందులు వాడకం తగ్గించి సేంద్రీయ పద్ధతిలో సాగు చేయాలని సూచించారు సేంద్రీయ వ్యవసాయం చేయడం వల్ల భూమిలో సేంద్రీయ కర్బన శాతం పెరుగుతుంది అని దాని వలన భూమి ఆరోగ్యం బాగుంటుంది అని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా యంటి ఎస్తేరు రాణీ మాట్లాడుతూ వివిధ రకాల కషాయాలు ఎలా తయారు చేసుకోవాలి వాటినీ చీడ పీడల నివారణలో ఎలా ఉపయోగించుకోవాలి అని తెలియపరిచారు. ఎఫ్‌పిఓ సిఇఓ వెంకట రత్నం మాట్లాడుతూ రైతులు ఏ విధంగా గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలి, పొదుపు ఎలా చేసుకోవాలి నాబార్డ్ ద్వారా సబ్సిడీ ఏవిధంగా పొందాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ పి.కుమార్, విఎఎ కొండలరావు, యంపిఇఓ మీరావలి, యూనిట్ ఇంచార్జ్ మాధవరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌ను కలసిన విన్నకోట సురేష్‌బాబు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పర్యటనకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌ని ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు విన్నకోట సురేష్‌బాబు బృందం కలిశారు. ఆయనతో పాటు సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ స్వర్ణ అనిల్‌కుమార్, రాష్ట్ర సెక్రెటరీ సుదేపల్లి శ్రీనివాస రావు, బాపట్ల జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ కలిసి ఏజెంట్ అసోసియేషన్‌లో సమస్యలను, ఏపిఆర్ ఈఆర్ఏ సభ్యత ఫీజును తగ్గించమని వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు.



## హెల్మెట్‌ను వీడొద్దు: సిఐ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు ఆదేశాల మేరకు మండలంలోని పల్లమల్లి గ్రామంలో ప్రజలకు హెల్మెట్ ధరించాల్సిన ఆవశ్యకత, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ఫలితాలు గురించి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ద్విచక్ర వాహన ప్రమాదాలకు సంబంధించి ఎక్కువగా హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రాణాపాయం కలుగుతుందని, హెల్మెట్ తోనే ప్రయాణం భద్రమని, హెల్మెట్ వీడొద్దని చీమకుర్తి ఎస్సై కృష్ణయ్య తెలియజేశారు.అతివేగం, సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలను నడపటం జరుగుతున్నాయి అన్నారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి భారినపడి భావి జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు..

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవన్‌ను కలిసిన ఇండ్ల వెంకటసత్యం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా భాద్యతలు చేపట్టి సారధ్యంలో భాగంగా గురువారం ఒంగోలు వచ్చిన పి.వి.యన్.మాధవన్‌ను కనిగిరి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య అధ్వర్యంలో మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడును ఘనంగా సన్మానించి శివాజీ చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో బిజెపి సభ్యత్వనమోదు పార్టీ అభివృద్ధికి చేస్తున్న కృషిని సత్యం తెలుపగా అభినందించి క్షేత్రస్థాయిలో బిజెపిని మరింత అభివృద్ధి చేసి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండిశెట్టి వెంకట రమణయ్య, ఇండ్ల వెంకటసత్యం, సుబ్బయ్య, పలువురు నాయకులు ఉన్నారు.

## కెటిసిలో నవోదయ స్టడీ మెటీరియల్ విడుదల



కనిగిరి, మేజర్‌న్యూస్:స్థానిక కెటిసి స్టడీసర్కిల్‌లో డాక్టర్ కెటిసి పాపారాయుడు రచించిన నవోదయ స్టడీ మెటీరియల్‌ను కనిగిరి సిఐ షేక్ ఖాజావలి గురువారం విడుదల చేశారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. కెటిసి పాపారాయుడు నిర్వహిస్తున్న ఈసంస్థ దిన దిన ప్రవర్ధమానమై వెలుగొందాలని పేర్కొన్నారు. శిక్షణ కొరకు చాలా సుదూర ప్రాంతాల నుంచి మన కనిగిరికి రావటం చాలా సంతోషదాయకమని అన్నారు. ఈ సంధర్భంగా స్టడీ సర్కిల్ నిర్వాహకులు కెటిసి పాపారాయుడును అభినందించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ బాషా, కెటిసి చైర్మన్ డా.కెటిసి పాపారాయుడు, డైరెక్టర్ ఆదినారాయణ ,ఉపాధ్యాయుణులు శ్రావణి, అను పల్లవి, విధార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.